# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 30, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం -29- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


# మహానాడు వేదికపై ఎన్టీఆర్ కు చంద్రబాబు నివాళి



- తెలుగుజాతి గుండెల్లో పెట్టుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్
- రెండు రంగాల్లో రారాజుగా రాణించడం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమైన ఘనత
- సమాజంలో అన్ని వర్గాలు కీర్తించే నాయకుడని కొనియాడిన చంద్రబాబు

**అమరావతి,:** తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి ఎన్టీఆర్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు వేదిక పైనుంచి నివాళులు అర్పించారు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమైన ఘనత అని చెప్పారు. సాధారణ రైతు బిడ్డగా పుట్టిన ఎన్టీఆర్ నటుడిగా, రాజకీయ నాయకుడిగా రాణించారని గుర్తు చేశారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన నాయకుడు మిగతా.. 2లో

## లిక్కర్ స్కామ్... జైల్లో ఉన్న రాజ్ కసిరెడ్డిని విచారిస్తున్న ఈడీ అధికారులు



- లిక్కర్ స్కామ్ లో ఈడీ విచారణ
- డబ్బు ఎలా మళ్లించారు, ఎవరెవరికి చేరిందనే కోణంలో దర్యాప్తు
- సిట్ అధికారులతో నిన్న ఈడీ అధికారుల భేటీ

**అమరావతి,:** మద్యం కుంభకోణం ఏపీ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న సంగతి తెలిసిందే. మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తమ దర్యాప్తును ప్రారంభించారు. మిగతా.. 2లో






- ఏపీలో పూర్తిగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు: ఏపీఎస్డీఎంఏ ప్రకటన
- మే 26 రాయలసీమలో ప్రవేశం
- మే 28 నాటికి రాష్ట్రమంతటా విస్తరణ
- అధికారికంగా ప్రకటించిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి ఎంతో ఉపశమనం కలిగిస్తూ నైరుతి రుతుపవనాలు రాష్ట్రమంతటా విస్తరించాయి. ఎండల తీవ్రతతో అల్లాడుతున్న జనాలకు చల్లని కబురు అందిస్తూ, వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ ఈ పవనాలు రాష్ట్రమంతటా మిగతా.. 2లో

## మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్.. వెయ్యిమంది సామాన్యులకు ఆహ్వానం




హైదరాబాద్‌లో ప్రపంచ సుందరి 2025 ఫైనల్స్

వచ్చే ఆదివారం హైటెక్స్‌లో తుది ఘట్టం

120 దేశాల్లో సోనీ టీవీలో లైవ్ టెలికాస్ట్

## కొత్త పార్టీ వార్తలపై తీవ్రంగా స్పందించిన కవిత, పత్రికపై ఆగ్రహం

కొత్త పార్టీ ఏర్పాటు వార్తలను ఖండించిన ఎమ్మెల్సీ కవిత




సోషల్ మీడియా కథనాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కవిత

తనను సంప్రదించకుండా వార్తలు రాశారని ఓ పత్రికపై ఫైర్

అది జర్నలిజమా లేక శాడిజమా అంటూ ఎక్స్‌లో ఘాటు వ్యాఖ్య

## ఆ రోజు బంగ్లాదేశ్‌ను విడిచేందుకు హసీనా మొదట ససేమిరా అన్నారు: చీఫ్ ప్రాసిక్యూటర్




అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఎదుట తజుల్ ఇస్లాం కీలక వివరాలు

ఉద్రిక్తతల వేళ దేశం విడిచి వెళ్లేందుకు షేక్ హసీనా నిరాకరించారని వెల్లడి

సైనికాధికారులు రాజీనామా కోరినా, ప్రధాని పదవి వదలనన్న హసీనా

పారిపోయే బదులు తనను కాల్చి చంపాలని సైన్యాన్ని కోరినట్లు వెల్లడి

## కాళేశ్వరంపై విచారణ.. జూన్ 5న కమిషన్ ముందుకు కేసీఆర్




- రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణులతో కేసీఆర్ చర్చలు
- ఇప్పటికే కేటీఆర్, హరీశ్‌రావుతో సమావేశమైన కేసీఆర్
- జూన్ 9న విచారణకు హాజరుకానున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!




- కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పనిచేస్తున్నారని కిషన్ రెడ్డి అసహనం
- అనుమతి లేకుండా ప్రెస్ మీట్లు పెడితే కఠిన చర్యలని స్పష్టం
- పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత ప్రయోజనాలకు వాడొద్దని సూచన
- బీజేపీ బాధ్యత గల పార్టీ అని, ప్రజల పక్షాన నిలవాలని పిలుపు

# అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు అన్న రేవంత్ రెడ్డి

- మాజీ సీఎం ఇంట్లోవాళ్లకే ఉద్యోగాలు ఇచ్చుకున్నారు: సీఎం రేవంత్ ఫైర్
- ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్సేనని వ్యాఖ్య
- చదువుతోనే ఉన్నత శిఖరాలు సాధ్యమన్న రేవంత్ రెడ్డి
- గత ప్రభుత్వం పేదలకు ఉద్యోగాలు ఇవ్వలేదని సీఎం విమర్శ



- ఉద్యోగ నియామకాలపై కుట్రలు జరుగుతున్నాయని ఆరోపణ

**హైదరాబాద్, :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగానే రాష్ట్రంలో రిజర్వేషన్లను అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో జరిగిన గురుకుల అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా.. 2లో

# టీడీపీ.. తెలుగు డ్రామా పార్టీ: వైఎస్ జగన్

- ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది
- చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు.
- పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు
- రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది”
- తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు.



గుంటూరు: తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంపై, ఆ పార్టీ అధినేత చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బుధవారం పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులతో భేటీలో బాబు సర్కార్ ఎన్నికల హామీల అమలును ప్రశ్నించారాయన. టీడీపీ అంటే.. తెలుగు డ్రామా పార్టీ. మహానాడు పెద్ద డ్రామా. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది?. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. .. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు చెప్పి, ఎక్కువ పరిష్కారాలు పొందిన వాళ్లు టీడీపీ వాళ్లే. ఎమ్మెల్యేలు వద్దన్నా.. వారికి మనం మంచి చేశాం. కానీ, చంద్రబాబు అన్యాయాలు చేస్తున్నారు. దీనికి వడ్డీ సహా చెల్లిస్తాం. అప్పుడే మరోసారి ఇలాంటి తప్పులు చేయడానికి భయపడతారు” అని జగన్ అన్నారు... చంద్రబాబు.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికొదిలేశారు. 143 హామీలను పూర్తిగా మిగతా.. 2లో

# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?: పవన్ కల్యాణ్

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని కఠినంగా శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు



**అమరావతి,:** వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ మిగతా.. 2లో

# అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే రిజర్వేషన్లు అన్న రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి



కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. చదువుకు ఉన్న ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, "చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు, చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది" అని సీఎం అన్నారు. సమాజంలో నెలకొన్న రుగ్మతలు, అసమానతలను నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి గౌరవించుకున్నామని గుర్తుచేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే, వారు చదువుకునే పరిసరాలు, మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమని సీఎం వ్యాఖ్యానించారు. గత పాలకుల వైఖరిని విమర్శిస్తూ, "ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు చదువులు వద్దని, వారు కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారు. దళితులు, బీసీలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం వ్యవహరించారు" అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత ఆశలపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ఆయన విమర్శించారు. "మాజీ ముఖ్యమంత్రి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయినప్పటికీ, ఇంకా లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. "నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారు. ఆరు నెలలు కూడా విరామం లేకుండా వాళ్ల ఉద్యోగాలు భర్తీ చేసుకుంటున్నారు. విద్యార్థులకు మాత్రం సంవత్సరాల తరబడి ఉద్యోగాలు దక్కకుండా చేస్తున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.

# ఆ రోజు బంగ్లాదేశ్‌ను విడిచేందుకు హసీనా మొదట ససేమిరా అన్నారు: చీఫ్ ప్రాసిక్యూటర్

**న్యూఢిల్లీ,:** గత సంవత్సరం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సమయంలో, అప్పటి ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి వెళ్లేందుకు తొలుత తీవ్రంగా నిరాకరించారని ఆ దేశ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం వెల్లడించారు. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌లో జరుగుతున్న విచారణ సందర్భంగా ఆయన ఈ విషయాలు వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగి, పరిస్థితి అదుపు తప్పుతున్న సమయంలో షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, దేశం విడిచి వెళ్లిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో, ఆమెతో పాటు పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, సైనికాధికారులపై బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించిన విచారణలో భాగంగా చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం కీలక వివరాలను ట్రైబ్యునల్ ముందుంచారు. గత ఏడాది ఆగస్టు 4వ తేదీన, దేశంలో అల్లర్లు తారాస్థాయికి చేరడంతో, కొందరు సైనికాధికారులు షేక్ హసీనా నివాసానికి వెళ్లి ఆమెను తక్షణమే రాజీనామా చేయాల్సిందిగా కోరినట్లు ఇస్లాం తెలిపారు. అయితే, అప్పటి అధికార అవామీ లీగ్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, పార్లమెంట్ స్పీకర్ షిరిన్ షర్మిన్ చౌదరి కూడా ప్రధాని పదవి నుంచి వైదొలగాలని హసీనాకు సూచించినట్లు ఇస్లాం వివరించారు. అయినప్పటికీ, దేశం విడిచి వెళ్లాలన్న సూచనను షేక్ హసీనా తీవ్రంగా ప్రతిఘటించారని ప్రాసిక్యూటర్ తెలిపారు. "పారిపోవడం కంటే నన్ను ఇక్కడే కాల్చి చంపేయండి. గణబంధన్‌లోనే నన్ను సమాధి చేయండి" అని ఆమె సైనికాధికారులతో అన్నట్లు తజుల్ ఇస్లాం తెలియజేశారు. చివరికి, అధికారుల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో, ఇష్టం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో ఆమె దేశం విడిచి వెళ్లారని ఆయన స్పష్టం చేశారు. గత సంవత్సరం ఆగస్టు 5న షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడి భారత్‌కు చేరుకున్నట్టు తెలుస్తోంది. ఆమెపై వందకు పైగా కేసులు నమోదై ఉన్నాయి. బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఇప్పటికే ఆమెపై అరెస్ట్ వారెంట్ జారీ చేయగా, కేసు విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో, షేక్ హసీనాను తమకు అప్పగించాలంటూ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారత ప్రభుత్వానికి దౌత్యపరమైన అభ్యర్థనలు పంపింది.

# మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్.. వెయ్యిమంది సామాన్యులకు ఆహ్వానం

**హైదరాబాద్, :** హైదరాబాద్ మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వనుంది. మిస్ వరల్డ్ 2025 పోటీల తుది ఘట్టం నగరంలోని హైటెక్స్ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుండగా, ఇప్పటికే నాలుగు ఖండాలకు చెందిన 40 దేశాల నుంచి ప్రతినిధుల ఎంపిక పూర్తయింది. వచ్చే ఆదివారం సాయంత్రం జరిగే ఈ ఫైనల్స్ కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం ఆయన సైబరాబాద్ పోలీస్, ట్రాఫిక్ పోలీస్, పర్యాటక శాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తుది పోటీలు హైటెక్స్‌లోని హాల్ నంబర్ 4లో జరుగుతాయని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమై రాత్రి 9:20 గంటలకు ముగిసే ఈ కార్యక్రమానికి సుమారు 3500 మంది కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం కోసం హైటెక్స్‌లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు జయేశ్ రంజన్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఈ అంతర్జాతీయ వేడుకలో కేవలం ప్రముఖులే కాకుండా సాధారణ ప్రజలకు కూడా భాగస్వామ్యం కల్పిస్తున్నారు. ఇందుకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా సుమారు 7500 మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో దాదాపు వెయ్యి మందికి అవకాశం కల్పించనున్నట్లు జయేశ్ రంజన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బాలీవుడ్, టాలీవుడ్ సినీ ప్రముఖులను ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కూడా ఈ వేడుకకు హాజరుకానున్నారు. ఫైనల్స్‌కు సంబంధించిన ప్రాక్టీస్ సెషన్లు మంగళవారం నుంచే ప్రారంభమయ్యాయని, బుధ, గురువారాల్లో కూడా ఇవి కొనసాగుతాయని జయేశ్ రంజన్ వెల్లడించారు. పూర్తిస్థాయి రిహార్సల్స్ మే 30, 31 తేదీల్లో ఉదయం జరుగుతాయని తెలిపారు. ఈ తుది పోటీలను సోనీ టీవీ ప్రపంచవ్యాప్తంగా 120 దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనుందని, ఈ ప్రసార సమయంలో దాదాపు 50 నుంచి 60 నిమిషాల పాటు తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ప్రాంతాల గురించి ప్రత్యేకంగా చూపిస్తారని ఆయన పేర్కొన్నారు. కాగా, తుది పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎవరు వ్యవహరిస్తారనే వివరాలను మిస్ వరల్డ్ సంస్థ త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తుందని జయేశ్ రంజన్ తెలిపారు.

## కొత్త పార్టీ వార్తలపై తీవ్రంగా స్పందించిన కవిత, పత్రికపై ఆగ్రహం

హైదరాబాద్, : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ పార్టీ పెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై ఆమె స్పందించారు. ఈ ఊహాగానాల్లో ఎటువంటి నిజం లేదని స్పష్టం చేస్తూ, ఒక దినపత్రికలో వచ్చిన కథనం క్లిప్పింగ్‌ను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. "కనీసం నన్ను సంప్రదించకుండా ఈ వార్త రాసిన పత్రికది జర్నలిజమా?? శాడిజమా?" అంటూ ఆమె ప్రశ్నించారు. ప్రస్తుతం కవిత చేసిన ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. కొంతకాలంగా తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. జాగృతికి అనుబంధ సంఘాలను వరుసగా ప్రకటించడం, సంస్థ కార్యకలాపాలను విస్తరించడం వంటి పరిణామాలతో ఆమె కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ అనంతరం పార్టీ అధ్యక్షుడు, తన తండ్రి కేసీఆర్‌కు ఆమె ఒక లేఖ రాయడం, ఆ తర్వాత అమెరికా పర్యటనకు వెళ్ళే ముందు జాగృతి అనుబంధ సంఘాల బాధ్యులను ప్రకటించడం వంటివి ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చాయి. సామాజిక మాధ్యమాల్లో అయితే ఏకంగా పార్టీ పేరు కూడా ఖరారైందని, కేసీఆర్ పంపిన దూతలతో కవిత జరిపిన మంతనాలు విఫలమయ్యాయని కథనాలు వెలువడ్డాయి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2వ తేదీన కవిత తన కొత్త పార్టీని ప్రకటిస్తారంటూ విస్తృతంగా వార్తలు వచ్చాయి. అయితే, ఈ కథనాలన్నింటినీ కవిత ఖండించారు. తనను సంప్రదించకుండా అవాస్తవాలు ప్రచురించడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు.

## తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి సీరియస్ వార్నింగ్!

**హైదరాబాద్, :** తెలంగాణలోని పార్టీ నేతల తీరుపై కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలతో పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై ఇటువంటి ధోరణులను సహించేది లేదని, గీత దాటితే కఠిన చర్యలు తప్పవని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని కొందరు తమ వ్యక్తిగత అవసరాలకు, ప్రచారాలకు వాడుకుంటున్నారని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆఫీసులో కేవలం పార్టీ విధానాలకు అనుగుణంగానే మాట్లాడాలని, పార్టీ ప్రయోజనాలను దెబ్బతీసేలా ఎవరూ ప్రవర్తించకూడదని ఆయన సూచించారు. ముఖ్యంగా, నేతలు ఇష్టానుసారంగా ప్రెస్ మీట్లు నిర్వహించి, వ్యక్తిగత దూషణలకు దిగడంపై కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకమీదట పార్టీ నాయకులు ఎవరైనా ప్రెస్ మీట్ పెట్టాలంటే కచ్చితంగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ నిబంధన తనతో సహా పార్టీలోని ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ నాయకులు హుందాగా ప్రవర్తించాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. భారతీయ జనతా పార్టీ అంటే సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన బాధ్యత గల పార్టీ అని కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ప్రజలు పార్టీ కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నారని, అలాంటి వారికి న్యాయం జరిగేలా నేతలు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా, అనవసర వివాదాలు సృష్టిస్తూ, వ్యక్తిగత దూషణలకు పాల్పడితే పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన మరోసారి హెచ్చరించారు. నేతలందరూ సమష్టిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కిషన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?: పవన్ కల్యాణ్

ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు. చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# టీడీపీ.. తెలుగు డ్రామా పార్టీ: వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి

143 హామీలను పూర్తిగా పక్కనపెట్టారు.చిన్నహామీ అయిన ఉచిత బస్సుకోసం కూడా ప్రజలు ఎదురుచూస్తున్నారు. గ్యాస్ సిలెండర్లు కూడా సరిగ్గా ఇవ్వలేకపోయారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువులు అటకెక్కాయి. సీబీఎస్ఈ, టోఫెల్, నాడు-నేడు, పిల్లలకు ట్యాబులు అన్నీ ఆగిపోయాయి. మా హయాంలో ప్రతి మూడు నెలలకూ ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వంలో అమ్మ ఒడికి పంగనామాలు పెట్టారు. ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన లేదు. చదివించలేక పిల్లలను పనులకు పంపే పరిస్థితులు కనిపిస్తున్నాయి... ఆరోగ్య శ్రీనికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. పేషెంట్లకు ఆరోగ్య శ్రీ అందని పరిస్థితి నెలకొంది. పేదలు వైద్యంకోసం అప్పులు పాలు అవుతున్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ఏడాది కాలంగా రైతు భరోసా లేదు. ధాన్యం సహా ఏ పంటకూ కనీస మద్దతు ధరలు రావడంలేదు. ధాన్యానికి కనీస మద్దతు ధరే కాదు, జీఎల్టీ రూపంలో ప్రతి ఎకరాకు రూ.10వేలు అదనంగా రైతుకు వచ్చేది. మిరప, పత్తి, చీనీ, టమోటో.. పొగాకు.. ఇలా ఏ పంట తీసుకున్నా రైతులకు ధరలు రాడంలేదు. రైతు బతుకు దళారీ పాలయ్యింది:.. ఏడాది కాలంలో ఒక్క ఉద్యోగంకూడా ఇవ్వలేకపోయారు. ఉన్న ఉద్యోగాలూ పీకేస్తున్నారు. 2.6 లక్షల మంది వాలంటీర్లు, 15వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్లు, రేషన్ వాహనాల మీద ఆధారపడ్డ 20వేల మంది ఇలా మొత్తంగా 3లక్షల ఉద్యోగాలను తీసేశారు. మన పాలనలో ఉద్యోగస్తుల్లో చంద్రబాబు విషం నింపారు. ఇప్పుడు ఒక్కరికీ ఐఆర్ ఇచ్చిన పాపాన పోలేదు, పీఆర్సీ లేదు. మూడు డీఏలు పెండింగ్, బకాయిలు పెండింగ్. చంద్రబాబును ఎందుకు తెచ్చుకున్నామని ఉద్యోగులు తలపట్టుకుంటున్నారు. ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. ఇసుక, మట్టి, సిలికా, క్వార్జ్, రాజధాని పనులు.. లిక్కర్ ఇలా దేన్నీ వదలకుండా దోచేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మనం రూ.2.73లక్షల కోట్లు డీబీటీ చేశాం. జగన్ చేశాడు, ఇప్పుడు చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు. మరణం తర్వాత ప్రతి ఇంట్లో నేను బతికే ఉండాలని ఆశపడ్డాను. అందుకే నేను ఇచ్చిన మాట నిలబెట్టుకోగలిగాను. కానీ చంద్రబాబు బటన్ నొక్కడంలేదు, దోచేసుకోవడం, దోచేసినది పంచేసుకోవడం చేస్తున్నాడు. రాష్ట్రానికి వచ్చిన ఆదాయాలు కూడా తగ్గిపోయాయి. దేశం మొత్తం 11 శాతం పెరిగితే.. మనకు 3శాతం పెరిగాయి. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు టీడీపీకి చెందిన గజ దొంగల ముఠా జేబుల్లోకి పోతోంది" అని జగన్ అన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

మొదటి పేజి తరువాయి

వ్యవసాయ రంగానికి కొత్త ఆశలు రేకెత్తిస్తూ ఈ పవనాలు రాష్ట్రమంతటా ఆవరించాయి. మే 26న రాయలసీమలోకి ప్రవేశించిన నైరుతి, ఈరోజు (మే 28) నాటికి ఆంధ్రప్రదేశ్ మొత్తం విస్తరించినట్టు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. సాధారణంగా జూన్ 4వ తేదీ ప్రాంతంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు ఈసారి తొమ్మిది రోజులు ముందుగానే పలకరించడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇంత త్వరగా రుతుపవనాలు రావడం ఇదే తొలిసారని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అరేబియా సముద్రంలోని వాతావరణ పరిణామాలు, భూమధ్యరేఖ మీదుగా వీస్తున్న గాలులు బలపడటమే ఈ ముందస్తు రుతుపవనాలకు కారణమని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) విశ్లేషిస్తోంది. దేశవ్యాప్తంగా కూడా 2025లో రుతుపవనాల కదలిక వేగంగా ఉందని అధికారులు తెలిపారు. ఈ సకాల వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు ఈ వర్షాలు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే పలుచోట్ల రైతులు వరి నారు నాటుతున్న చిత్రాలు సోషల్ మీడియాలో కనిపిస్తుండటం, వ్యవసాయ వర్గాల్లో నెలకొన్న కొత్త ఉత్సాహానికి నిదర్శనంగా నిలుస్తోంది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

## లిక్కర్ స్కామ్... జైల్లో ఉన్న రాజ్ కసిరెడ్డిని విచారిస్తున్న ఈడీ అధికారులు



**అమరావతి,:** మద్యం కుంభకోణం ఏపీ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతున్న సంగతి తెలిసిందే. మద్యం కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తమ దర్యాప్తును ప్రారంభించారు. ఈ కేసులో కీలక వ్యక్తిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి (కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి)ని విచారించేందుకు ఈ ఉదయం ఈడీ అధికారులు విజయవాడ జిల్లా జైలుకు చేరుకున్నారు. రాజశేఖర్ రెడ్డి నుంచి వాంగ్మూలం నమోదు చేసుకునేందుకు ఈడీ అధికారులు ఇప్పటికే కోర్టు నుంచి అనుమతి పొందారు. మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన సొమ్మును ఎలా దారి మళ్లించారు, ఈ నగదు ఎవరెవరి చేతులు మారింది, ఎప్పుడెప్పుడు ఈ లావాదేవీలు జరిగాయి అనే అంశాలపై ఈడీ అధికారులు రాజ్ కసిరెడ్డిని ప్రధానంగా ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిన్న ఈడీ బృందం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులతో సమావేశమైంది. కేసు పూర్వాపరాలను సిట్ అధికారులు ఈడీకి వివరించారు. ఇకపై ఈ కేసు విచారణలో పరస్పరం సహకరించుకోవాలని ఇరు దర్యాప్తు సంస్థలు నిర్ణయించుకున్నాయి. మద్యం కుంభకోణంలో ఏ-1 నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డితో పాటు ఇతర నిందితులు, మద్యం వ్యాపారులు, కొందరు మాజీ అధికారులు సిట్‌కు ఇచ్చిన వాంగ్మూలాల ఆధారంగా, ఈ అక్రమ లావాదేవీల ద్వారా వచ్చిన ముడుపులు చివరకు ఎవరికి చేరాయనే విషయంపై ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ అంచనాలను బలపరిచేందుకు పక్కా ఆధారాలను సేకరించాల్సి ఉందని అధికారులు భావిస్తున్నారు. రాజ్ కసిరెడ్డి ఏర్పాటు చేసుకున్న క్యాష్ హ్యాండ్లర్ల ద్వారా వసూలైన డబ్బు ఎన్ని దశలు దాటి, ఎవరికి చేరిందనే విషయంపై ఇటీవల అరెస్టు చేసిన ముగ్గురు కీలక వ్యక్తుల విచారణలో మరిన్ని వివరాలు బయటపడినట్లు సమాచారం. గత ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా చక్రం తిప్పారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఓఎస్‌డీగా పనిచేసిన కృష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ శాశ్వత డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను సిట్ అధికారులు ఇప్పటికే విచారించారు. సిట్ సేకరించిన ఈ వివరాల ఆధారంగా ఈడీ తన దర్యాప్తును ముందుకు తీసుకెళ్లనుంది.

# మహానాడు వేదికపై ఎన్టీఆర్ కు చంద్రబాబు నివాళి

మొదటి పేజి తరువాయి



పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించిన నాయకుడు ప్రపంచంలో ఎన్టీఆర్ మాత్రమేనని చంద్రబాబు చెప్పారు.

పదవికి కొత్త భాష్యం..

అధికారం అంటే బాధ్యత అని, పదవి అంటే సేవ చేసే అవకాశమని, పాలకులు అంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాలే మార్చిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సాధారణ ప్రభుత్వ ఉద్యోగి స్థాయి నుంచి తెలుగు సినీరంగంలో ఎవరెస్టుగా ఎదగడం, ప్రజల కోసం పార్టీ పెట్టి ముఖ్యమంత్రి కావడం అనితర సాధ్యమని, మన కళ్లముందు కనిపించిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్ జీవితమేమీ పూలపాన్పు కాదని, నిరంతరం పోరాటాలతోనే ఆయన ఎదిగారని చెప్పుకొచ్చారు. స్వీయక్రమశిక్షణ, నీతి నిజాయితీ, పట్టుదల ఆయన ఆయుధాలని చంద్రబాబు తెలిపారు.

పసుపు జెండా శాశ్వతం..

43 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ రూపొందించిన పసుపు జెండా దేశ రాజకీయాల్లో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని చంద్రబాబు చెప్పారు. ఈ జెండా శాశ్వతంగా ఉంటుందని, తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ గుర్తుంటారని అన్నారు. సినీ రంగంలో 33 ఏళ్లు, రాజకీయ రంగంలో 13 ఏళ్ల పాటు ఎన్టీఆర్ అద్వితీయ చరిత్ర సృష్టించారని తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం చూస్తూ ఏ సంకల్పం చేసినా దానిని సాధించే శక్తి, సామర్థ్యం మీకు వస్తుందని చంద్రబాబు వివరించారు.

ఆయన ప్రసంగమే ఓ గర్జన..

చైతన్యరథంపై రాష్ట్రంలో తిరుగుతూ ఎన్టీఆర్ గర్జించారని చెప్పారు. ఎన్టీఆర్ ప్రసంగిస్తుంటే గర్జించినట్లే ఉండేదని గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో మరెవ్వరికీ సాధ్యం కాని ఘనతలు ఎన్నో ఆయన అలవోకగా సాధించారని చంద్రబాబు కొనియాడారు. ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా అని, యువతకు భవిష్యత్తు అని, కార్మిక లోకానికి అండ అని చెప్పారు. సమాజంలో అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు పేర్కొన్నారు.

సుపరిపాలనకు ఆద్యులు ఎన్టీఆర్..

సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన తో పాలనలో కొత్త ఒరవడికి ఎన్టీఆర్ ఆద్యులుగా నిలిచారని చంద్రబాబు చెప్పారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని రెండు రూపాయలకు కిలో బియ్యం తెచ్చారని, అందరికీ పక్కా ఇళ్లు, బడుగులకు జనతా వస్త్రాలు అందించారని గుర్తు చేశారు. వృద్ధాప్య పెన్షన్లు, రూ.50కే హార్స్ పవర్ విద్యుత్, గురుకుల పాఠశాలల ఏర్పాటు, పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం, మహిళలకు ఆస్తి హక్కు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉద్యోగాల కల్పన, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం... ఇలా సంక్షేమాన్ని-అభివృద్ధిని సమతుల్యం చేశారని చంద్రబాబు పేర్కొన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి, సింగిల్ విండో విధానానికి రూపకల్పన చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు, మహిళలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆరేనని గుర్తుచేశారు.

### రాజకీయాల్లోకి రాకముందు కూడా..

ఎన్టీఆర్ నిరంతరం ప్రజల కోసమే ఆలోచించేవారని, రాజకీయాల్లోకి రాకముందు కూడా ప్రజల కష్టాల్లో ఉన్నప్పుడు నేనున్నానంటూ ముందుకొచ్చి సాయం చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చంద్రబాబు తెలిపారు. 1952 సంవత్సరంలో రాయలసీమలో కరువు వచ్చినప్పుడు,1962లో భారత్ చైనా మధ్య యుద్ధం జరిగినప్పుడు ఎన్టీఆర్ జోలె పట్టి విరాళాలు సేకరించారని చెప్పారు. 1965లో భారత్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం జరిగినప్పుడు, 1972లో రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు, 1977లో దివిసీమ ఉప్పెన సంభవించినప్పుడు... వేల మంది మృత్యువాత పడి, లక్షలాది మంది నిరాశ్రయులైతే ఎన్టీఆర్ స్వయంగా దివిసీమ వెళ్లి సేవా కార్యక్రమాలు చేపట్టారు.

### ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేద్దాం...స్వర్ణాంధ్ర సాధిద్దాం..

ఈ నాలుగు దశబ్దాల్లో ఎన్నో మైలురాళ్లు దాటొచ్చామని చంద్రబాబు తెలిపారు. ఎన్నో విజయాలు, మరెన్నో అనుభవాలు మూటగట్టుకున్నామని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలు ముందుకు తీసుకువెళ్తున్నామని, ఆయన స్ఫూర్తితోనే సంక్షేమానికి, సంస్కరణలకు, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం కోసం ఎన్టీఆర్ తపించారని, ఆయన ఆశయ సాధన కోసం పీ4 విధానాన్ని తీసుకువచ్చామన్నారు. దీని ద్వారా జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వివరించారు. పార్టీ సిద్దాంతాల్లో నూతనత్వాన్ని తెచ్చేందుకు తీసుకొచ్చిన 6 సూత్రాలు గేమ్ చేంజర్ అవుతాయని అన్నారు. ఎన్టీఆర్ ఆశీస్సులతో 2047 నాటికి తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు.

## కాళేశ్వరంపై విచారణ.. జూన్ 5న కమిషన్ ముందుకు కేసీఆర్

**హైదరాబాద్, :** కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన ఘటనపై జరుగుతున్న విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట హాజరు కావాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించుకున్నారు. పలు దఫాలుగా రిటైర్డ్ ఇంజనీర్లు, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపి, వారి సలహాలు స్వీకరించిన అనంతరం జూన్ 5వ తేదీన విచారణకు హాజరుకావాలని ఆయన నిర్ణయించినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి.మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కమిషన్ ఇప్పటికే వందకు పైగా అధికారులు, ఇతర వ్యక్తులను విచారించింది. వారిలో చాలామంది, అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల ప్రకారమే తాము నడుచుకున్నామని కమిషన్‌కు తెలియజేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌లకు కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసి, వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. హరీశ్ రావు, ఈటల రాజేందర్ విచారణకు హాజరవుతామని ఇప్పటికే స్పష్టం చేయగా, కేసీఆర్ నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. గతంలో విద్యుత్ అవకతవకలపై నియమించిన కమిషన్ నోటీసులిచ్చినప్పుడు కేసీఆర్ న్యాయస్థానాలను ఆశ్రయించి, సుప్రీంకోర్టు నుంచి ఊరట పొంది విచారణకు హాజరుకాని నేపథ్యంలో కాళేశ్వరం కమిషన్ విషయంలో ఆయన వైఖరిపై సందిగ్ధత ఏర్పడింది. అయితే, ఈసారి విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన ఇప్పటికే రెండుసార్లు ఎర్రవల్లి ఫాంహౌజ్‌లో మాజీ మంత్రి హరీశ్ రావుతో, ఒకసారి కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. కమిషన్ నోటీసులకు ఎలా స్పందించాలి? విచారణ సమయంలో అడిగే ప్రశ్నలకు మౌఖికంగానా లేక లిఖితపూర్వకంగానా.. ఎలా సమాధానాలు ఇవ్వాలనే అంశాలపై వారు సమాలోచనలు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా, ఇప్పటికే కమిషన్ విచారణకు హాజరైన రిటైర్డ్ ఇంజనీర్లతోనూ కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారని తెలిసింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు దెబ్బతినడానికి దారితీసిన పరిస్థితులపై కేసీఆర్ పూర్తిస్థాయిలో సమాచారం సేకరిస్తున్నట్లు సమాచారం. విజిలెన్స్ నివేదికలోని అంశాలు, ఎక్కడ లోపాలు జరిగాయి? నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఏం చెప్పింది? నిర్మాణ సంస్థలు కమిషన్‌కు ఎలాంటి సమాచారం ఇచ్చాయి? సమస్యలు తలెత్తడానికి గల ప్రధాన కారణాలు ఏమిటనే కోణంలో ఆయన ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. వీటితో పాటు, దేశంలోని ఇతర ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్నవాటికి సంబంధించిన వివరాలను కూడా ఆయన సేకరించినట్లు సమాచారం. కాగా, మాజీ మంత్రి హరీశ్ రావు జూన్ 9న కమిషన్ విచారణకు హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు.

## పెద్దపల్లి పరిధి రజక సంఘం నూతన కార్యవర్గం నియామకం...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 28.పెద్దపల్లి జిల్లా చాకలి ఐలమ్మ. పోరాట పటమను కొనసాగిస్తూ ఏర్పడిన రజక సంఘం పెద్దపల్లి జిల్లా పరిధిలో నూతన నియామకాలు చేయడం జరిగింది అని రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన పెనుగొండ ప్రణయ్ ని జిల్లాప్రచార కార్యదర్శిగా, బొడ్డుపల్లి వెంకటేష్ ని పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా, జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ నియమిస్తూ, నియామక పత్రాలను అందజేశారు. నూతనంగా ఏర్పడిన సభ్యులు మాట్లాడుతూ.. రజక సంఘం అభివృద్ధి ధ్యేయంగా రజకుల పక్షాన పోరాడడానికి అన్ని రకాలుగా ముందుంటామని హామీ ఇచ్చారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కో ఆర్డినేటర్ కొల్లూరి.మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పలయ్య, రాష్ట్ర ఉప అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బ్యాంక్ సురేష్, జిల్లా అధికార ప్రతినిధి అలువాల రాజేందర్, బ్యాంక్ రమేష్, నవీన్, కుమార స్వామి తధితరులు పాల్గొన్నారు.

## గ్రామం అనంతసాగర్ లో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : ఈ రోజు అనంతసాగర్ గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం హసన్ పర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్



ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ల కోసం అనంతసాగర్ గ్రామబీఆర్ఎస్ అడక్ కమిటీ నియమించడం జరిగింది.ఈ ఆడక్ కమిటీ సభ్యులుగా బండ సాగర్ రెడ్డి, దొంతి సుధాకర్ రెడ్డి ,రామంచ సంపత్, అంబాల రమేష్, గడ్డం విద్య సాగర్, బూరుగుపల్లి విజయ్ కుమార్ ,బైకని రవికుమార్, గడ్డం వెంకటేష్,8 సభ్యులతో కూడిన కమిటీని నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండ రాజిరెడ్డి, రామంచ సుధాకర్, రామంచ ప్రభాకర్,రామంచ వినొద్, రామంచ బిక్షపతి, రామంచ కిషన్, మేడిపల్లి సురేష్, దూలం పవన్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు
### విజయవంతమైన జిల్లా మహాసభలు
### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని, హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభలు విజయవంతంగా ముగిసాయని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి మాట్లాడుతూ కామ్రేడ్ గంగిళ్ళ లింగారెడ్డి మే 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు సిపిఐ హనుమకొండ జిల్లా 2వ మహాసభలు విజయవంతంగా జరిగాయని, ఈ మహాసభలో ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేసిందని, జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ పోరాటాలు ఉధృతం చేయడంతో పాటు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేసారని అన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పారదర్శకంగా అర్హులైన పేదలకు అందించాలని, నగరంలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రైతాంగ సమస్యలను పరిష్కరించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు తరుగు పేరిట మిల్లర్లు ఒక క్వింటా ధాన్యానికి 5 కిలోల వరకు తరుగు తీస్తున్నారని అన్నారు.ఈ మిల్లర్ల దోపిడీని అరికట్టి తరుగు పేరుతో కోత పెట్టిన ధాన్యానికి డబ్బులని తిరిగి రైతులకు చెల్లించాలని, అసంపూర్తిగా ఉన్నా దేవాదుల ప్రాజెక్టు, గండిపల్లి, గౌరవెల్లి వరద కాల్వను పూర్తి చేయాలని, మడికొండ రాంపూర్ లో ఉన్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని, ప్రైవేట్ హాస్పిటల్ లో విచ్చల విడి దోపిడీని అరికట్టాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని నియంత్రించాలని, రైల్వే కోచ్ పరిశ్రమకు భూములు కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం కల్పించాలని పలు తీర్మానాలు చేసిందని వాటి అమలు కోసం జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రానున్న రోజుల్లో రాజీలేని పోరాటాలు చేస్తుందని తెలిపారు.ఈ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు నూతన జిల్లా కౌన్సిల్ ను ప్రకటించరాని, ఏకగ్రీవంగా నూతన జిల్లా కౌన్సిల్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.నూతన జిల్లా కౌన్సిల్ ఎన్నిక45 మందితో నూతన సిపిఐ జిల్లా కౌన్సిల్,19 మందిలో జిల్లా కార్యవర్గం ఎన్నిక జరిగిందని తెలిపారు.జిల్లా కార్యదర్శిగా కర్రె బిక్షపతి, సహాయ కార్యదర్శులుగా తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, కార్యవర్గ సభ్యులుగా సిరబోయిన కరుణాకర్, అదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, ఉట్కూరి రాములు(రైతు సంఘం,కర్రె లక్ష్మణ్ వ్యవసాయ కార్మిక సంఘం నకీర్తి ఓదెలు, భాషబోయిన సంతోష్ విద్యార్థి సంఘం మంచాల రమాదేవి మహిళ సమాఖ్య జక్కు రాజు గౌడ్ఎఐటియూసి ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టేపాక రవి, మునగాల బిక్షపతి, నేదనూరి రాజమౌళి లతో పాటు 45 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నేదునూరి రాజమౌళి, రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, ఎదునూరి వెంకట్రాజం, జక్కు రాజు గౌడ్, కొట్టేపాక రవి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావు గారు తెలుగు జాతి గర్వకారణం. నటుడిగా, నాయకుడిగా,ప్రజాసేవకుడిగా ఆయన చరిత్రలో అజరామరంగా నిలిచిపోయారు డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి..!!



( జనం రిపోర్టర్ ) : ఎల్.బి నగర్ నియోజకవర్గం వనస్థలిపురం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి గారు జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు..ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ.. “ఈ రోజున ఇలాంటి మహానుభావుని జయంతిని జరుపుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన సినిమాలు కేవలం వినోదం మాత్రమే కాదు, విలువల పాఠాలు,ధర్మ మార్గదర్శకాలు. రాముడు,కృష్ణుడు,కర్ణుడు,శివుడు వంటి పాత్రల్లో ఆయన ప్రదర్శించిన నటనకు తలవంచని గౌరవం అందరి గుండెల్లో నిలుస్తుందని అన్నారు.?? “ఎన్టీఆర్ గారు రాజకీయ రంగంలోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రాంతీయ గౌరవాన్ని పెంపొందించి, సామాన్య ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారు. ముఖ్యమంత్రిగా పదవిలో ఉన్న సమయంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. యువత ఎన్టీఆర్ గారి జీవితం నుండి ప్రేరణ తీసుకొని, సమాజం కోసం పనిచేయాలని కోరుకుంటున్నాను. ఆయన ఆశయాలను నిజం చేయడమే నిజమైన నివాళి” అని కార్పొరేటర్ గారు వివరంగా పేర్కొన్నారు.

## వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



దారూర్ మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ గిడ్డంగి ఆవరణలో ఆరబోసిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని



రైస్ మిల్లర్లకు చేర వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. అనంతరంపెద్దేముల్ మండలం, మంబాపూర్ లో జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం చేపట్టిన వరి కొనుగోలు కేంద్రం ఆవరణలో ఆరబోసిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఉన్నారు.

## వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: పెద్దముల్ ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తాండూర్ నియోజకవర్గంలోని భారీగా వర్షం పడటం వల్ల వరి ధాన్యాన్ని అధికారులు పరిరక్షించాలని అన్నారు.కలెక్టర్ తన చాంబర్ లో వరి ధాన్యం సేకరణ, ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయటం, రవాణా సదుపాయం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ డిఎంసిఎస్ రాము, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి,



పౌరసరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్టర్లు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కలిసి దారు వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి ఆవరణలో, పెద్దేముల్ మండలం మంబాపూర్ వరి కొనుగోలు కేంద్రాల లో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు నష్టం జరగకుండా ధాన్యాన్ని మిల్లులకు చేర్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## సినీ, రాజకీయ రంగాల్లో .. చెరగని సంతకంగా మారిన యుగపురుషుడు ఎన్టీఆర్ మరో వందేళ్లు అయినా మసకబారని తేజం నందమూరి తారక రామారావు

### సనపల వరప్రసాద్ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు




మాధవధార : ( జనం రిపోర్టర్ ) : సినీ, రాజకీయ రంగాల్లో .. చెరగని సంతకంగా నందమూరి తారక రామారావు ఉన్నారని,తెలుగువారికి నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయమని 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ అన్నారు.నందమూరి తారకరామరావు జయంతి సందర్భంగా స్థానిక 50వ వార్డులో సనపల వరప్రసాద్



ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా 50వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గల ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టీ షర్టులను ఆవిష్కరించి టిడిపి నాయకులకు,కార్యకర్తలకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగువారికి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం అని,ఎన్నో సంస్కరణలకు ఎన్టీఆర్ నాంది పలికారని, ‘ఎన్టీఆర్ యుగపురుషుడు. ఆయన నెలకొల్పిన తెలుగు దేశంపార్టీ ఓ ప్రభంజనం. ప్రజాసంక్షేమాన్ని ప్రవేశపెట్టిన మొదటి సీఎం ఎన్టీఆర్. నటనలో తొలి పది స్థానాలు ఆయనవే’ అని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించి, అప్పటివరకూ రాజ్యాధికారానికి దూరంగా వున్న కులాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటూ తెలుగు రాజకీయ రంగంలో తనదైన ముద్రవేసిన ప్రజానేత ఎన్ టి ఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సనపల రామచంద్రరావు, గోవిందరాజు, అజయ్,చక్రి, పరమేష్,పప్పల గౌరి,నంబాల నాగరాజు,మోహన్,టిఎస్ఎన్ రాజు,పెంటకోట వెంకటరావు, నాయుడు,నంబాల వదంతరావు,కూర్మారావు, శేఖర్, శ్రీను,ఎన్టీఎస్ కుమార్, నంబాల సత్యనారాయణ, రామరాజ్యం,శాంతి, అంజలి, గ్యాస్ నాయుడు,భాను ప్రకాష్ అప్పలనాయుడు,సనపల మురళి,సనపల సత్తిబాబు ఉన్నారు.

## జూన్ 1 న సత్తమ్మ...మరిడిమాంబ పండుగ మహొత్సవం.
### పసుపు కుంకుమలు సమర్పించుకోవడానికి ఏర్పాట్లు.
### అందముగా అమ్మవారి ఆలయం



సింహాచలం.. ( జనం రిపోర్టర్ ) : అప్పన్న సోదరి, అడవివరము, శ్రీనివాస్ నగర్ పరిసర 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవతగా విరాజిల్లుతున్న శ్రీ సత్తమ్మ తల్లి.. మరిడిమాంబ అమ్మవారి పండగ మహొత్సవం ఈనెల 1 న ఆదివారం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అధ్యక్షులు పి వెంకట్రావు లు బుధవారం తెలిపారు. ఈ పండుగ మహొత్సవంలో భాగంగా ఆరోజు అమ్మవారిని తెల్లవారుజామున సుప్రభాతసేవ తో మేలుకొలిపి ఆరాధన గావిస్తామన్నారు. అనంతరం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా



తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. కావున భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించుకొని ముడుపులు, మొక్కుబడులు తీర్చుకోవచ్చునన్నారు. అమ్మవారు ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడముతోపాటు భారీగా విద్యుత్ దీపాలంకరణ చేస్తున్నామని అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించనున్నట్లు చెప్పారు. ఆలయం వద్ద భక్తులకు మంచినీరు మజ్జిగ,ప్రసాదం అందజేయనున్నట్లు వీరు చెప్పారు..సమావేశం లో ఆలయం కమిటీ ఉపాధ్యక్షులు గంట్ల కనకరాజు జాయింట్ సెక్రెటరీ బలిరెడ్డి శ్రీనివాస రావు తదితరులు అంతా పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలం లో
## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన చేవెళ్ల ఇంచార్జి భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లాప్రతినిధి: మొయినాబాద్ ( జనం రిపోర్టర్ ) : మొయినాబాద్ మండలం లోని శ్రీ రామ్ నగర్ , నక్కల పల్లీ, ఎథ్ బార్ పల్లి , టోల్ కట్ట గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని లబ్ధి దారులకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ నియామక పత్రాలు ఇచ్చి ప్రారంభించారు. ఈ స్కీమ్ ద్వారా అర్హులైన పేదలందరికీ సొంత ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు వచ్చే ఆర్థిక సంవత్సరానికి గానూ ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను కేటాయించింది. కాగా మొదటి విడతలో సొంత జాగా ఉన్నవారికే ఇండ్లను కేటాయిస్తోంది ప్రభుత్వం. వచ్చే విడత నుంచి ఇంటి స్థలం లేని వారికి ప్లాట్ మంజూరు చేసి రూ. 5 లక్షలతో ఇల్లు నిర్మించనుంది అని తెలియజేశారు ...మరియు ఎస్టీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారికి అదనంగా రూ. లక్ష సాయం అందించనున్నట్లు తెలిపారు. అంటే బీసీ, మైనార్టీ వర్గాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు సాయంగా అందిస్తుంటే, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం రూ. 6 లక్షలు సాయం అందించనున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల్లోనూ ఈ వాగ్దానం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు స్కీమ్ ద్వారా ఇల్లు కట్టుకునేందుకు ఎస్టీ, ఎస్టీలకు రూ. 6 లక్షలు, ఇతరులకు రూ. 5 లక్షలు సాయంగా అందిస్తామన్నారు ఇప్పుడు అందుకు అనుగుణంగానే హామీని అమలు చేస్తోంది అని కొనియాడారు ..ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను మహిళల పేరు మీదే అందించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. మహిళలు సంతోషంగా ఉంటే రాష్ట్రం బాగున్నట్లే అని పేర్కొంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను మహిళ పేరు మీద మంజూరు చేయనున్నట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాల కృష్ణ రెడ్డి , ఎంపీటీసీ కేబుల్ రాజు , ఎంపీటీసీ గణేష్ , నర్సింగ్ రావు , విఠల్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గురుకుల విద్యాలయ, సాంఘిక సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం అవార్డు సన్మాన కార్యక్రమం లో
## గడ్డం వంశీకృష్ణ....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 28. తెలంగాణ గురుకుల విద్యాలయ, సాంఘిక సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం అవార్డు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్ , శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ , శాసనసభ సభ్యుడు వినోద్ , పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...“తెలంగాణ గురుకుల విద్యాలయాలు రాష్ట్ర యువతకు అత్యుత్తమ విద్యావకాశాలు కల్పించడమే కాకుండా, మానసిక, శారీరక, సాంస్కృతిక అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు చేస్తున్న కృషి అభినందనీయం, ఈ అవార్డు కార్యక్రమం విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని అందించింది” అని అన్నారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...“తెలంగాణ ప్రభుత్వం విద్యను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోంది. గురుకుల విద్యా సంస్థల ద్వారా రాష్ట్రం యొక్క భవిష్యత్ పటిష్టంగా నిర్మితమవుతోంది. విద్యార్థులు పోటితత్వాన్ని కలిగి, దేశవ్యాప్తంగా తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణం” అని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క తెలంగాణ గురుకుల విద్యాలయ సంస్థ విద్య, క్రీడలలో చేస్తున్న ఆవిష్కరణల్ని ప్రశంసించారు.మంత్రి శ్ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..“తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి పునర్నిర్మాణం అవసరం. యువతకు మెరుగైన అవకాశాలు అందించేందుకు ఈ సంస్థ అద్భుతంగా పనిచేస్తోంది” అని తెలిపారు.




## 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మే 28 (జనం రిపోర్టర్) పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 20 పరీక్ష కేంద్రాల్లో 5308 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లాలో 20 కేంద్రాల్లో పరిగి-3, తాండూర్-7, కొడంగల్-1, వికారాబాద్-5, మోనిపేట్-2, కుల్కచర్ల-2 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి



సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలోడీఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ వెంకటరవణ, ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మాజీ పార్లమెంటు సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి బహుమానంగా ఇచ్చరా....?




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 28. పెద్దపల్లి పార్లమెంటు నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ పై మాజీ పార్లమెంటు సభ్యులు వెంకటేష్ నేత పేరును ఇప్పటికీ గోదావరిఖని ప్రభుత్వ అధికారులు కొనసాగించడం సబబేనా... అని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ పరిధికి కేటాయించిన నిధులతో అంబులెన్స్ ఏర్పాటు చేస్తే, వెంకటేష్ నేత తన సొంత నిధులతో కొనుగోలు చేసి, ప్రభుత్వ ఆసుపత్రికి బహుమానంగా ఇచ్చినట్లుగా ఉంది. ఫోటోలు మాత్రం తొలగించి, నిధులు మాత్రం పార్లమెంటు పరిధి అని సూచిస్తున్న ఈ అంబులెన్స్ పై ఉన్న ఫోటోను వీక్షించండి. ప్రస్తుతం కూడా బోర్లకుంట వెంకటేష్ నేత నే ఎంపీ నా, గడ్డం వంశీకృష్ణ ఎంపీ నా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసినటాస్క్ ఫోర్స్ అధికారులు




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అత్మకూరు మండలంలో నకిలీ విత్తనాల నియంత్రణలో భాగంగా మండల టాస్క్ ఫోర్స్ బృందం బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఈ బృందంలో ఎం ఏ ఓ వినయ్ కుమార్, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ పాల్గొన్నారు. ఈ బృందం అత్మకూరు మండల పరిధిలోని మన గ్రోమోర్ సెంటర్, సంకల్ప్ రిటైల్ స్టోర్, మహేశ్వరి ట్రేడర్స్, జువారీ ఫామ్ హబ్ లిమిటెడ్ విత్తన విక్రయ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీల్లో విత్తనాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, నిల్వ చేసిన విత్తనాల నాణ్యత లబ్దిదారులకు ఇచ్చే బిల్లులను బృందం సోదించింది.విత్తన విక్రయదారులు నిబంధనల ప్రకారం సరైన రికార్డులను నిర్వహించాలని, ప్రతి విక్రయానికి రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, అధికారుల బృందం ఆదేశించింది. తనిఖీలు రైతుల హక్కులను కాపాడటానికి, నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చేపట్టిన ముఖ్యమైన చర్యగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 30న కలెక్టరేట్ల వద్ద జరుగు ధర్నా కు తరలిరండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్య క్షులు అజయ్



. అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఉపాధి హామీ కూలీల సమస్యల సాధనకై ఈ నెల 30న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమానికి ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మండల అధ్యక్షులు శంకర్ పిలుపునిచ్చారు .బుధవారం అమరచింత మండలం లోని పామిరెడ్డి పల్లె గ్రామంలోకూలీలతోమాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి. ఉపాది కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారుఅనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పని చేస్తున్న 8 వారాలైనా పడని కూలీ డబ్బులు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల వల్ల వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పనిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే పాత బకాయిలు విడుదల చేయాలని పని ప్రదేశాలలో వాటర్ టెంట్ మెడికల్ కిట్టు ఓఆర్ఎస్ పాకెట్లు కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని పనిచేసిన కూలిలకు 100 150 రూపాయలు మాత్రమే పడుతున్నాయని వెంటనే 8 వారాల కూలీ డబ్బులు విడుదల చేయాలని లేనియెడల కూలీలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పని ప్రదేశం లో రోజు కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందిచడం లేదని ఆరోపించారు. అదేవిదంగా ప్రతి వారం చేసిన పనులకు పే స్లిప్పులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కొలతల పేరుతొ తక్కువ కూలి లు ఇస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాది సిబ్బందికి 6నెలలు గా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గు చెటని. పెండింగ్ జీతాలతో పాటు సిబ్బందికి పదోన్నతులు కల్పించి బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని. ప్రస్తుతం వున్న జాబ్ కార్డుల్లో కొత్త పేర్లు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారుఈనెల 30న ఉపాధి హామీసమస్యలపరిష్కరించాలని చేపట్టే కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా కు కూలీలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ గోవిందు పెంటన్న అలివేల గోపి రఘు అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ వ్యాధి నియంత్రణ పై అవగాహన కార్యక్రమం




గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఫిరంగిపురం మండలం మెరికాపూడి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు బుధవారం జాతీయ ప్లారోసిస్ వ్యాధి నియంత్రణ పై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా గుంటూరు జిల్లా ప్లారోసిస్ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ హాజరై ప్లారోసిస్ ఫ్లోరోసిస్ నియంత్రణ నివారణ గురించి గ్రామ స్థాయి లో పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు లకి మండల స్థాయి సూపెర్వైజర్ల కి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లారోసిస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జిల్లా అధికారి డాక్టర్ గిరిధర్ మాట్లాడతూ ఫ్లోరోసిస్ ఏ విదంగా వ్యాపిస్తుందో దానిని ఏ విదంగా నివారణ చేయాలో తెలియచేశారు. ముఖ్యం గా బోరువెల్ తాగునిటీ ద్వారా. పొగాకు సంబంధిత అలవాటు ద్వారా బ్లాక్ సాల్ట్. బ్లాక్ టీ, వంటివి మితిమిరా ఉపయోగిస్తే ప్రజలు త్వరగా ఫ్లోరోసిస్ వ్యాధి బారిన పడతారు అని వివరించారు. ప్రాథమిక విద్య చదువు కునే పిల్లలు( 3.4.5) తరగతులు అందరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని వివరించారు. అలాగే కమ్యూనిటీ సర్వే కూడా గ్రామాల్లో చేయాలని వివరించారు. నివారణ లో భాగంగా రక్షిత తాగునీరు.కాల్షియమ్, విటమిన్ సి ఈ అధికముగా పోషకాలు ఉన్న కూరలు పండ్లు తీసుకోవాలి అన్నారు. అవగాహన కార్యక్రమం లో మెరికాపూడి గ్రామ కమ్యూనిటీ అధికారి పి. లింగరాజు, ఏ ఎన్ ఎమ్. పి పాపులమ్మ. ఆశా వర్కర్లు. రమణ అనూష అంగన్వాడీ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## స్వర్గీ య నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని శాఖా గ్రంథాలయం పెదకాకాని నందు “వేసవి విజ్ఞాన తరగతుల్లో”భాగంగా “31” వ రోజు విద్యార్థిని విద్యార్థులకు స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, యోగా, పుస్తక ప్రదర్శన,డాన్స్,ఇన్ డోర్ గేమ్స్ ఆడించటమైనది. ఈ రోజు వేసవి విజ్ఞాన తరగతులకు “16” మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులకు స్వర్ణాంధ్ర 2047 అనే అంశంపై వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగినది పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు 6-6-2025వ తేదీన బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. పెదకాకాని శాఖ గ్రంథాలయం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినదిఈ కార్యక్రమంలో వీఆర్వో నాగేశ్వరరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారుఈ కార్యక్రమం శాఖా గ్రంథాలయం పెదకాకాని గ్రంథాలయాధికారి ఆధ్వర్యంలో నిర్వహించటమైనది

## యుగపురుషుడు స్వర్గీయ ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని లూథర్గిరి కాలనీలో ఘన నివాళులు పెదకాకాని లూథర్ గిరి కాలనీలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా టిడిపి నేతలు మినీ మహానాడు ఏర్పాటు చేశారు మండల సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు టిడిపి జెండా ఎగురవేశారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు తదనంతరం భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ సినీరంగంలోనే కాక తెలుగు దేశం పార్టీ స్థాపించి రాజ్యాధికారానికి వెనుకబడి ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ఉప కులాలలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చి అవకాశాలు కల్పించి రాజ్యాధికారానికి చేరువ చేయడమే కాక సంక్షేమం అభివృద్ధి పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారని తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచ వ్యాప్తంగా గర్వించేలా చేసిన ఎన్టీఆర్ ఒక యుగపురుషుడు అని తెలిపారు.మండల టిడిపి సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు తొలగించి అవమానించారని కేంద్రం ఎన్టీఆర్ పేరుతో నాణెం విడుదల చేసిందని పేర్లు తొలగించినా ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయంగా ఉంటారన్నారు.పొన్నూరు నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ల ద్వారా చంద్రబాబు నాయుడు పేదల ఆకలి తీర్చారని జగన్ మోహన్ రెడ్డి అక్కసుతో అన్నా క్యాంటీన్లు మూసివేసి పేదల పొట్టలు కొట్టారని టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లు పునః ప్రారంభం చేస్తామన్నారు.జిల్లా తెలుగు మహిళా నాయకురాలు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బెజ్జం గోపాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ మద్యపాన నిషేధం చేసి తెలుగింటి ఆడపడుచులకిచ్చిన మాట నిలబెట్టుకుని అండగా నిలిచారని జగన్ మోహన్ రెడ్డి మద్యపాన నిషేధం పేరుతో రేట్లు పెంచి పేదల రక్తాన్ని జుర్రుకుని కల్తీ మద్యపానంతో అమాయకుల ప్రాణాలు బలిగొని ఎన్టీఆర్ వంటి మహనీయులతో పోల్చుకోవడం సిగ్గుచేటని అన్నారు మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు బెజ్జం గోపాలకృష్ణ మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి గ్రామీణ ప్రాంతాల వికాసంతో ఎన్టీఆర్ కలలు ఆశయాలు సాకారం చేయడం నెరవేరుతున్నాయని వైసిపి ఎన్ని దుష్ప్రచారాలు చేసినా హామీలన్నీ నెరవేరుస్తామని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కోలాటపు మాణిక్యరావు,లింగంగుంట అశోక్, బంగారు రాధ, అమర్లపూడి మరియరాణి,సికినం కోటేశ్వరరావు,చిన్నారావు,వీర్నపునాగేశ్వరరావు, ఆలపాటి సత్యనారాయణ, వీర్నపు వినీల్, జొన్న కూటి దానియేలు,తుమ్మరకోటి పీటర్ పాల్,మండే రవికుమార్,బెన్హర్, రాజేష్ తదితరులు పాల్గొని స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు.



## విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు 102 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస ప్రధాన కార్యదర్శి టిఎన్టియుసి నాయకులు జవాజి శ్రీనివాస్ పాల్గొని సహచర అధికారులు నాయకులతో కేకును కట్ చేసి ఉపన్యాసిస్తూ మాట్లాడుతూ ఎన్టీ రామారావు అన్ని రంగాలలో సినీ రంగాలలో రాజకీయ రంగంలో ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దశ దిశలు వ్యాపింప చేశారని వారి యొక్క మాట క్రియ ఏది చేపట్టిన సంచలనంగా మారేదని అలాంటి నాయకుడి లక్షణాలను పుణికిపుచ్చుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకు వెళుతున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువ నాయకుడు గౌరవ మంత్రి అలాగే నారా లోకేష్ వారి ఆశయాలకు అనుగుణంగా పార్టీని ఆంధ్రప్రదేశ్ ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వక్తలు ఎన్టీ రామారావు గురించి కొనియాడారు విశ్రాంత ఆచార్యులు శామ్యూల్ మాట్లాడుతూ వారు చూపిన బాటలో నడుస్తున్న చంద్రబాబు నాయుడు లోకేష్ బాబులు హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందుం టుందని ఆకాంక్షి చారు. సీఈ ఆలపాటి శివప్రసాద్, ఏసీ ఈ వెంకటేశ్వర్లు, టిఎన్టియుసి నాయకులు ఎడ్ల రాధాకృష్ణ, లావు రాంబాబు, వికాస మాజీ కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు, కోడూరు కనకరాజు, డిప్యూటీ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు నూతక్కి వెంకటేశ్వర్లు జేమ్స్ తదితరులు ఎన్టీ రామారావు గురించి మాట్లాడారు. కార్యక్రమంలో డైలీ వేజెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, బురదగుంట రత్తయ్య, నేలపాటి రమేష్ బాబు, విశ్రాంత ఉద్యోగి మేక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళులర్పించారు.



## రామగుండం ఎన్‌టిపిసిలో అధికార ప్రముఖుల ఆధ్వర్యంలో జెమ్ 2025 అమ్మాయిల సాధికారత......



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం: మే 28.రామగుండం ఎన్‌టిపిసిలో అధికార ప్రముఖుల ఆధ్వర్యంలో జెమ్ 2025 కార్యక్రమం జరిగింది. సనక్త మహిలా సమితి సీనియర్ సభ్యులు సునీత, జైకుమార్, శ్రీనివాసన్, ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణలో దక్షిన్ దీపాంజాలి, మహిలా సమితి అధ్యక్షులు రంజనా దువా, ఎన్‌టిపిసి రామగుండం, తెలంగాణలో గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ (జెమ్) వర్క్‌షాప్ 2025 కార్యక్రమం నిర్వహించారు. . ఈ సందర్భన కాకతీయ ఫంక్షన్ హాల్‌లో ఒక శక్తివంతమైన సాంస్కృతిక కార్యక్రమంతో ప్రారంభమైంది, నృత్య ప్రదర్శనలు, పాటలు, ప్రసంగాలు, స్కిట్‌లు, యోగా, కరాటే ద్వారా వారి ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులను ఉద్దేశించి, శ్రీమతి. ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కూడా వర్క్‌షాప్ సమయంలో వారు అభివృద్ధి చేసిన సానుకూల అలవాట్లను ముందుకు తీసుకెళ్లినందుకుగాను శ్రీనివాసన్ ను ప్రోత్సహించారు. మొబైల్ ఫోన్ వినియోగాన్ని పరిమితం చేయాలని, వారి అభ్యాస అనుభవాలను స్నేహితులతో పంచుకోవాలని ఆమె వారిని కోరారు. మే 28 న, ప్రముఖులు తరగతి గదులను సందర్శించారు, విద్యార్థులతో సంభాషించి, వారి అభ్యాసాల గురించి ఆరా తీశారు. వారు విద్యార్థుల కళాకృతులను గమనించి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు వారి అంకితభావం, సృజనాత్మకతను కొనియాడి చాక్లెట్లను పంపిణీ చేశారు. వారి వసతి గృహాలు, భోజన ప్రాంతం, నియంత్రణ గదితో సహా వేదికను కూడా పరిశీలించారు, వారి అద్భుతమైన ఏర్పాట్లు, హృదయపూర్వక ప్రయత్నాలు, ఇంటరాక్షన్ కోసం రామగుండం ఎన్ టి పి సి నిర్వహణను ప్రశంసించారు, అమ్మాయిలను తాజా ప్రేరణ, వారి ఆకాంక్షలను ఎక్కువ దృష్టితో కొనసాగించాలనే సంకల్పంతో ఉద్బోధించారు.ఈ కార్యక్రమం చెట్ల పెంపకం వేడుకతో ముగిసింది,



## సురభి శ్రీధర్ జన్మదినం సందర్భంగా గర్భిణీ స్త్రీ కి పౌష్టిక ఆహారం పంపిణీ....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 28. గోదావరిఖని బాపూజీ నగర్ లోని , గర్భిణి మహిళలకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ సురభి శ్రీధర్ జన్మదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం పౌష్టిక ఆహారం సంబంధించిన వస్తువులను అమ్మ పరివార్ స్వచ్ఛ సేవ సంస్థ ఆధ్వర్యంలో డా.




సురభి శ్రీధర్ అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడుతూ. గర్భిణీ తో ఉన్న మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీ తో ఉన్న ప్రతి మహిళ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమ్మ పరివర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, నిస్సహాయ పిల్లలకు ఆశ్రయం ఇవ్వడం కాకుండా ప్రతిరోజు నిస్సహాయులకు, నిర్భాగ్యులకు అన్న దాన కార్యక్రమం చేపడుతున్న సంస్థ బాధ్యులందరికీ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని సురభి శ్రీధర్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి సహస్ర అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, అంగన్వాడి టీచర్ రమా తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి వర్యులు నందమూరి తారక రామారావు గారికి ఘన నివాళులు



గుంటూరు **(జనం రిపోర్టర్) :**ప్రజా సంక్షేమానికి అవిరళ కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు గారి సేవలు సదా స్మరణీయమని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ పేదల పట్ల అచంచలమైన గౌరవం, వారి ఉన్నతికి అవిశ్రాంతంగా కృషి చేసిన ప్రజా ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారన్నారు. ఎన్టీఆర్ పాలనా కాలంలో రాష్ట్ర సచివాలయంలో విధులు నిర్వహిస్తూ అతి దగ్గరగా ఆయన పాలనతీరుని గమనించామని, ఎంతో ముందు చూపు ఉన్న నేత అని కొనియాడారు. అటువంటి పేదల పక్షపాతి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, బి.శ్రీనివాసరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, మేనేజంర్ బాలాజీ బాష, ఉపా సెల్ పిఓ రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం మన అందరి బాధ్యత....

### పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని మాధవి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 28. మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ (జి) హాల్ పెద్దపల్లి నందు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ డి.ఇ.ఓ. శ్రీమతి మాధవి మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ, ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్య. దీనికి పేద మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువ గా గురి అవుతున్నారు. సమాజంలో ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహనా కల్పించాలి, ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లో వారికి అవగాహనా కల్పించాలి, సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య కాబట్టి, పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలి అని అన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణలా తో పాటు, సామాజిక కారణాలు దోహదం చేస్తాయి, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారు, కాబట్టి మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరు అవగాహనా కలిగి ఉండి, అప్రమతం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చు. బలరామ కృష్ణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించు కోవచ్చు, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు. ముక్యంగా యువత, పిల్లలు ఆకర్షణకు గురి అయి, పట్టణాలకు వచ్చి వ్యభిచార గృహాలలో అమ్మబడుతున్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30 వేల మంది అమ్మాయిలను మహిళలను కాపాడడం జరిగింది. ఇందులో చిన్న పిల్లలు, యువతులు ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారు. సైబర్ ట్రాఫికింగ్ ద్వారా ఈ అక్రమ రవాణా చాలా పెరిగి పోయింది, ముఖ్యంగా విద్యార్థులు అనవసరం అయినా అప్స్ ద్వారా పర్సనల్ ఫొటోస్ వీడియోస్ పంపడం ద్వారా సెక్స్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు. మీరు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న మన సిబ్బంది ఈ విషయాలపై అవగాహనా పొంది, ఇతరులకు అవగాహనా కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం ఎలా జరుగుతుంది, బాధితురాలి పైన ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా, చట్టాలు భారతీయ న్యాశనిత (బిఎన్ఎస్), అనైతిక ట్రాఫిక్ నివారణ చట్టం (ఐటిపిఏ), (పిఓసిఎస్ఓ )లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం,(పిసిఎంఏ) పిల్లల వివాహాలు, చిరునామాలను నిషేధిస్తుంది , సఖి, భరోసా, చైల్డ్ లైన్, పోలీస్ టోల్ ఫ్రీ నంబర్స్ 1098, 100, 181, 1930, 181 ల గురించి చెప్పడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారిని మాధవి, ప్రజ్వల ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ, చీఫ్ డిజిటల్ ఆఫీసర్ కవిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(జి) ప్రిన్సిపాల్ అరుణ, ప్రజ్వల సిబ్బంది అంబర్ సింగ్, పెద్దపల్లి నుండి కెజిబివి మోడల్ స్కూల్, రెసిడెన్సియల్ స్కూల్, నుండి స్కూల్ అసిస్టెంట్ టీచర్స్ పాల్గొన్నారు.

## మట్కా నిర్వాహకులు అరెస్ట్..




పొన్నూరు మే 28. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో జట్కా మట్కా ఆడుతున్న నిర్వాహకులను పట్టణ సిఐ వీరా నాయక్ బుధవారం అరెస్టు చేశారు .పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద మట్కా ఆడుతున్న నారాయణ శ్రీనివాస ఆంజనేయులు, కనిశెట్టి వెంకట సుబ్బారావు, సయ్యద్ కరిముల్లా అదుపులోకి తీసుకొని వారి వద్ద 1800 వందల రూపాయలు సీజ్ చేసామని సీఐ తెలిపారు.మట్కా, జట్కా,పేకాట ఏమైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.పట్టణంలో ఎక్కడైనా మట్కా, పేకాట ,నెంబర్లు ఆట ఇంకా ఏమైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటే పోలీస్ వారి కి ప్రజలు సమాచారం ఇచ్చి సహకరించవలసిందిగా కోరారు.

## లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ అమలు.....

### డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

### రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 28. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలు పై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు.రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు.మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రెసిడెంట్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు.బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని, వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పొందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఋతుస్రావసమయంలో పరిశుభ్రత చాలా ముఖ్యం




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్) :స్త్రీలలో ఋతుక్రమ సమయంలో రక్తస్రావం జరిగేటప్పుడు జననేంద్రియాల పరిశుభ్రత చాల ముఖ్యమని ఏలేశ్వరం అర్బన్ పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ ఎం.సౌభాగ్య సరోజ తెలిపారు. బుధవారం నాడు ఋతుక్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ సౌభాగ్య సరోజా ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాట్లాడుతూ స్త్రీలు ఋతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన అనేక గర్భాశయ వ్యాధులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకున్నట్లు అవుతుందని,ఇంకా సమాజంలో ఋతుక్రమం పట్ల అనేక అపోహలు,మూఢనమ్మకాలు ఉన్నాయని, ఆ సమయంలో వారికి కుటుంబ సభ్యుల సహాయం చాలా అవసరమని అన్నారు. సానిటరీ పాడ్స్ వాడటం వలన ఇన్ఫెక్షన్స్ దరి చేరకుండా చూసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయలక్ష్మి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు




ఏలేశ్వరం,(జనం రిపోర్టర్) :కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం నగర పంచాయతీలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశానుసారం నగర పంచాయతీ టీడిపి నాయకులు బొదిరెడ్డి సూచనలుతో పార్టీ కార్యాలయము వద్ద ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలవేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.జహహె ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. మాజి ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల పట్ల అంకిత భావంతో మెలిగే వారిని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం నకు నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్ అని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గట్టిం పెద్దకాపు, కౌన్సిలర్ లు, పెంద్ర శీను, ఎండగుడి నాగబాబు కోణాలవెంకట రమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు, అనంతారపు రాజు, రాతికిది సతీశ్,పెద్ద సంఖ్యలో టీడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు.... ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన...

రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: మే -28.పెద్దపల్లి జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 22 తేదీన ప్రారంభమై మే 28 తో పరీక్షలు ముగిసాయని, జిల్లా వ్యాప్తంగా 13 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, పోలీస్, వైద్య, ఆరోగ్య, పాఠశాల విద్య శాఖ అధికారులు, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం...

### ఈనెల 30న ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట..
### జూన్ 1న పోచమ్మ బోనాలు..
### జూన్ 3న ఎల్లమ్మ బోనాలు..
### జూన్ 4న ఎల్లమ్మ తల్లి కళ్యాణం..
### కోటి రూపాయలతో ఆలయ నిర్మాణం..




చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో దాదాపు కోటి రూపాయలతో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన ఆలయంలో ఈనెల 30న శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్,ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్ లు తెలిపారు.కొండాపూర్ గ్రామంలోని ఆలయం వద్ద బుధవారం మీడియా సమావేశంలో గౌడ కులస్తులు మాట్లాడుతూ కొండాపూర్ గ్రామ శివారులోని తాటి వనంలోని 10గుంటల స్థలంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని పునర్ నిర్మించినట్లు పేర్కొన్నారు.జూన్ 1న పోచమ్మ బోనాలు,జూన్ 2నజోగు తిరుగుట,3న ఎల్లమ్మ బోనాలు,ఘట్టం తీయుట,4న ఎల్లమ్మ తల్లి కళ్యాణంను శ్రీరామక శ్రీనివాస్ శర్మ చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి వారం రోజులపాటు జరిగే శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరను విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని భక్తులను గౌడ సంఘ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు గుడాల సంపత్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు పైడిపల్లి మల్లేశం గౌడ్,నారగోని శ్రీనివాస్, బుర్ర సదానందం,పైడిపల్లి కుమార్, పైడిపల్లి రాములు, కొమ్మరే లక్ష్మయ్య,జాగిరి కుమార్, పైడిపల్లి వెంకన్న, మార్క రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు...

### శివసత్తుల పూనకాలు డప్పు చప్పులతో కదిలిన వడ్డెర కులస్తులు..



చిగురుమామిడి( జనం రిపోర్టర్):చల్లంగా చూడు పోచమ్మ తల్లో అంటూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బుధవారం వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పుచప్పుళ్ల శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రెక్కలు ముక్కలు చేసుకొని పనిచేస్తున్న తమ కష్టాలు తొలగిపోవాలని వారు పోచమ్మ తల్లిని వేడుకున్నారు.వడ్డెర కులస్తులము ఐకమత్యంతో ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి బోనాలను చేసి నైవేద్యం సమర్పిస్తామని పేర్కొన్నారు.ప్రతి గడప నుండి చిన్న పెద్ద తేడా లేకుండా కదిలి వచ్చి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.అన్ని రంగాల్లో వెనుకబడిన వడ్డెర కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల్లో తమకు ప్రత్యేక కోట కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.తమ హక్కుల సాధన కోసం ఐక్యమత్యంతో ఉద్యమిస్తామని వడ్డేర కులస్థులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు దున్నపోతుల సారయ్య, దున్నపోతుల రాజయ్య, దున్నపోతుల రాములు, దున్నపోతుల కుమారస్వామి, దున్నపోతుల అజయ్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తప్పిపోయిన లారీ డ్రైవర్ మహమ్మద్ సిద్ధికి



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : మహమ్మద్ సిద్ధికి మహమ్మద్ అక్బర్ సిద్ధికి వయస్సు:35 సంవత్సరాలు కులం: ముస్లిం వృత్తి లారీ డ్రైవర్ ఆర్ఓ ఎడపల్లి గ్రామం మండలం మరియు నిజామాబాద్ జిల్లా అను వ్యక్తి లారీ డ్రైవర్ గా పని చేయుచు తేదీ 24-5 -2025 రోజున వైజాగ్ నుండి లారి ఫర్టిలైజర్ లోడుతో బయలుదేరి మహారాష్ట్రకు వెళుతూ మార్గమధ్యంలో హసన్ పర్తి మండలం ఆరేపల్లి వంగపాడు గ్రామ క్రాస్ రోడ్డు ఓఆర్ఆర్ పై ఓవర్ రోడ్డు మీద లారీని ఆపి అతిగా మద్యం సేవించి, లారీని నడిపే స్థితిలో లేకపోవడంతో లారీ క్లీనర్ అయిన రాజప్ప అను వ్యక్తి లారీ యజమాని అయిన మహమ్మద్ అజారుద్దీన్ కు తెలియపరచగా అట్టి యజమాని వేరే ఇంకొక డ్రైవర్ను పంపించగా అతను వచ్చి లారీన్ని తీసుకెళ్లినట్లు తెలిసింది కానీ మహమ్మద్ సిద్ధికి అనే లారీ డ్రైవర్ వంగపాడు లోనే రోడ్ మీద ఉండగా హసన్ పర్తి గస్తీ పోలీసులు వచ్చి అతని ఎవరూ అని విచారించగా అతను లారీ డ్రైవర్ అని చెప్పి అతని ఊరు ఎడపల్లి నిజామాబాద్ అని చెప్పగా పోలీసులు విచారించి వారి బందువుల నెంబర్స్ తీసుకొని వారితో మాట్లాడినారు అతను తన ఇంటికి వెళ్తా అని లారి ఆపమని వేడుకోగా పోలీసు వారు ఒక లారీని ఆపి ఎక్కించినారు తర్వాత అతను ఇంటికి వెళ్లకుండా మరి ఎక్కడికో వెళ్లినాడని అతను ఇంటికి రాలేదని హసన్ పర్తి లో మిస్ అయ్యాడని తెలుసుకొని అతని బాబాయ్ మహమ్మద్ అక్రమ్ అను వ్యక్తి హసన్ పర్తి పియస్ కు పిర్యాదు చేయగా హసన్ పర్తి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసినది

# బాల్యవివాహాలు, బాల కార్మిక చట్టాలపై అవగాహన కార్యక్రమం..



పొన్నూరు మే 28. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బాల్య వివాహాలు, బాల కార్మికుల చట్టాలపై మండల స్థాయి అధికారులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఆర్ఐఎఫ్ కోఆర్డినేటర్ సమీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిరోధిక చట్టాలపై వివిధ అంశాలను వివరించారు. బాల్యవివాహాలు జరిపించడం వలన మహిళల్లో శారీరక మానసిక రుగ్మతలు ఏర్పడతాయని తద్వారా జీవన ప్రమాణాలు కుంటూ పడతాయని సూచించారు. బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే సిహెచ్ పిసికి తెలియపరచాలని పేర్కొన్నారు. ఆడపిల్లలకు 19 సంవత్సరాలు ,పురుషులకు 25 సంవత్సరాల నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని తెలిపారు. చట్ట వ్యతిరేకంగా వివాహం జరిపితే లక్ష రూపాయల జరిమానా తో పాటు రెండు సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరికొండ వెంకటరమణ, సి ఎస్ డబ్ల్యూ ఎస్ అక్కయ్య, అరుణకుమారి పలువురు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అందుకే షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :నకిలీ విత్తనాలు అమ్మితే షాపులలో లైసెన్సులు రద్దు చేస్తామని మండల వ్యవసాయ అధికారి అరవింద్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా పట్ట ణంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు విత్తన కంపెనీల విత్తనాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్ తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పొన్నూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..





పొన్నూరు మే 28. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి ,స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటిసారిగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత అన్న ఎన్టీఆర్ రామారావుది అని కొనియాడారు.తెలుగు జాతి ప్రజల కీర్తి ప్రపంచ నలుమూలల తీసుకు వెళ్ళటమే కాకుండా పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నాడన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయంలో స్టేషనరీ లేక ప్రజల ఇబ్బందులు

నందలూరు,(జనం రిపోర్టర్) :మండలంలోని నల్లతిమ్మయ్య పల్లి గ్రామ సచివాలయ కార్యాలయం నందు సర్టిఫికెట్ లు జారీ చేసే స్టేషనరీ లేక సచివాలయ ప్రజలు ఆడపూరు సచివాలయం వద్దకు వెళ్లి సేవలు పొందుతున్నారు. ఉన్నత అధికారులకు తెలియజేసినా స్టేషనరీ అందజేయలేదని సిబ్బంది తెలపడం జరిగింది. నల్లతిమ్మయ్య పల్లి నుండి ఆడపూరుకు దాదాపు మూడు కిలోమీటర్లు వరకు వెళ్ళాల్సి వస్తోందని నల్లతిమ్మాయపల్లె ప్రజలు వాపోతున్నారు. సదరు సచివాలయంలో సిబ్బంది లేకపోయినా ఆడపూరుకు వెళ్లి సేవలు పొందాలంటూ సిబ్బంది చెబుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు సచివాలయంలోని సమస్యలను పరిష్కరించి సచివాలయ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని నల్లతిమ్మాయ్య పల్లి ప్రజలు కోరుతున్నారు.

# యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ ..కందుల వేణు వర్ధన్



పొన్నూరు మే 28. జనం రిపోర్టర్:విశ్వవిఖ్యాత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి నీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. బుధవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు .అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ అనే కోత్త పార్టీని పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతా సుడిగాలి పర్యటన చేసి 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు .నాలుగు సార్లు ఆంధ్రపదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేసిన ఘనత నందమూరి తారక రామారావు కే దక్కుతుంది అలాగే తన మంత్రివర్గంలో అనేక మంది బీసీలకు స్థానం కల్పించి బీసీలకు రాజకీయ చైతన్యం కలిగించి మొట్టమొదటి వ్యక్తి నందమూరి తారక రామారావు ప్రజలందరి సంక్షేమం కోసం అన్నమాట ప్రకారం అధికారం లోకి వచ్చిన వెంటనే మద్యనిషేధం కోసం మొట్టమొదటి సంతకం పెట్టి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్న ధీరోదాత్తుడు నందమూరి తారక రామారావు .జనవరి 18 1996న తుదిశ్వాస విడిచారు .ప్రస్తుతం రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరూ నందమూరి తారక రామారావు అడుగుజాడల్లో నడవాల్సి అవసరం ఎంతైనా వుంది అని కందుల వేణు వర్ధన్ కొనియాడారు.

# యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం



నందలూరు, (జనం రిపోర్టర్) : అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగా శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం ఎంపీడీవో రాధాకృష్ణన్ ఆధ్వర్యంలో పి ఈ టి విజయ్ కుమార్ యోగ శిక్షణ కార్యక్రమాన్ని ప్రసిద్ధ వైష్ణవ దేవాలయం శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ యోగసాధన తో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సూచించారు. నేటి సమాజంలో ప్రతి మనిషి మానసిక, శారీరక, ఒత్తిడిని జయించేందుకు యోగ ఉపయోగకరంగా



ఉంటుందన్నారు. యోగాతో మరెన్నో ఉపయోగాలు ఉన్నాయని కావున ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకోవాలని అన్నారు. కరోనా లాంటి మహమ్మారిని కూడా యోగా ద్వారా తరిమి కొట్టవచ్చని, అందుకోసం ప్రతి ఒక్కరూ రోజుకు ఒక్క గంట అయినా యోగా కార్యక్రమాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లారెడ్డి, ఈ ఓ పి ఆర్ డి అనిల్ కుమార్, ఎంఈఓ నాగయ్య, ఏపిఎం శ్రీహరి, ఏవో మల్లికార్జున, సి సి,డి రామ మోహన్, యోగా గురువులు కొత్తపల్లి రాజా ఆచారి, గెలివి సురేంద్ర కుమార్, ఎంబలూరు ప్రదీప్, వల్లంకొండు శివకుమార్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# : "హంగర్ ఫ్రీ వరల్డ్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి రవి గారు హాజరు



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్): మే,28.ప్రతి సంవత్సరం మే 28న ప్రపంచ ఆకలి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారు దేగా జరుపుకుంటూ, మేడిపల్లి బ్రాంచ్‌లో "హంగర్ ఫ్రీ వరల్డ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గారు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ:"ఒకరి ఆకలిని తీర్చడం అనేది కేవలం అన్నం పెట్టడం మాత్రమే కాదు, అది మనిషి లోని మానవతను చాటించే పని. మలబార్ గ్రూప్ చేపట్టిన 'హంగర్ ఫ్రీ వరల్డ్' కార్యక్రమం సామాజిక న్యాయాన్ని నిలబెట్టే ఒక శ్రేష్ఠమైన ప్రయత్నం. ప్రతి రోజు 60,000 మందికి ఉచిత భోజనం అందించడమంటే, అది మన దేశంలోని ఎన్నో పేద కుటుంబాలకి ఆదారంగా నిలుస్తోంది. ఈ సేవా కార్యక్రమం నన్ను ఎంతగానో స్ఫూర్తిపరిచింది అని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు."ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ వారి 2025%-%26 సంవత్సరానికి గల ప్రణాళికను ప్రకటించారు. ఈ ఏడాది 2.20 కోట్ల భోజనాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమం లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మేడిపల్లి వారి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి




హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) : హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ హాల్ లో రాష్ట్రంలో ఉన్న రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలను అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చేపట్టిన టీజీ ఎస్ డిసి తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ టీజీ సీడ్స్ విత్తనాలు రైతు సౌభాగ్యానికి సోపానాలు అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాష్ట్ర సీడ్స్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మరియు హన్మకొండ



జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి.వెంకట్రాం నరసింహారెడ్డి వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి.దేవేందర్ రావు మరియు హన్మకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు హన్మకొండ వరంగల్ జిల్లా సీడ్స్ కంపెనీ యజమానులు మరియు రైతులు కౌలు రైతులు రైతు కూలీలుతదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# వీర సావర్కర్ జయంతి ఘనంగా నిర్వహణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..!!



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, (జనం రిపోర్టర్):- మే 28.రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో వీర సావర్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు కలిసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి గారు సావర్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ, "సావర్కర్ గారు స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తీవ్రంగా పోరాడారు. 'హిందుత్వ' భావజాలానికి ఆద్యుడు ఆయనే. తన జీవితంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ దేశభక్తిలో ఏమాత్రం వెనుకడుగు వేయలేదు" అని కొనియాడారు. దేశవ్యాప్తంగా ఈ రోజు ఆయన్ని స్మరించుకుంటూ అనేక కార్యాచరణలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాం నేత,మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి నందికొండ గీతారెడ్డి,లయ,కిరణ్ కుమార్,నేరెంకి రవి,ప్రసన్న,అనిత, కవిత,పద్మ రెడ్డి,రాధిక,భారతి,గీత, సౌమ్య, మాధవి,విజయశ్రీ తదితర మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# దియేటర్ ఆకస్మిక తనిఖీ



మొగల్తూరు, మే28 జనం రిపోర్టర్: మొగల్తూరులోని చెరుకూరి థియేటర్ ను బుధవారం స్థానిక తహసీల్దార్ ఆకస్మిక తనికీ చేశారు. దియేటర్లో టాయ్లెట్ సదుపాయాలు, ఫైర్ సెక్యూరిటీ, కూల్డ్రింక్స్, స్నాక్స్ విక్రయ ధరలుతో పాటు టికెట్ ధరలు పరిశీలించారు. ఈసందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ తమ దియేటర్లో 15 రోజులుగా సినిమాలు వేయడం లేదని అయితే నిబందనలు పాటిస్తున్నట్టు వివరించారు. చెరుకూరి దియేటర్స్ లో గల స్క్రీన్ వన్లో 250 మంది, స్క్రీన్ టూ లో 150 మంది మాత్రమే సినిమా వీక్షించాలన్నారు. ఆయన వెంట విఆర్వో సుభాషిణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.



మొగల్తూరు, మే28, జనం రిపోర్టర్: దివంగత ముఖ్యమంత్రి తెలుగు భాష గౌరవాన్ని ఎల్లలు చాటిన యగపుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి ఆయా కార్యాలయాల సిబ్బంది ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ స్థాయిలో చాటి చెప్పి, పేదరిక నిర్మూలనకు, రాష్ట్ర అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన కృషిని వివరించారు.

## శ్రీ వానరాశి పద్మారావు గారు పుష్ప సూర్య సత్య గారు దంపతుల పెళ్లి రోజు ప్రత్యేక కార్యక్రమం - "అన్నదానం"



పొదిలి (జనం రిపోర్టర్) :పెళ్లి రోజు సందర్భంగా, తూర్పు గోదావరి జిల్లా ఏడిద వాస్తవ్యులు శ్రీ వానరాశి పద్మారావు గారు మరియు పుష్ప సూర్య సత్య గారు తమ జీవితంలోకి ముద్ర వేసే మరపురానివారైన కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ లక్ష్మణ రావు గారిని జ్ఞాపకం చేసుకునే ఉద్దేశంతో ఒక గొప్ప సామాజిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నలుగురు నిరుపేదలకు అన్నదానం చేస్తూ వారి పేరులో మంచి పనిని కొనసాగించారు. ఈ అనేక ఉత్సాహభరితమైన దివ్యమైన దినం, హెూప్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం, ఆప్త సమాజంలోని నిరుపేదలకు భోజనం అందిస్తూ, వారి తాత్కాలిక అవసరాలను తీర్చడమే కాకుండా, తమ పూర్వీకుల పేరు మీద మంచి చారిటబుల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా:నలుగురు నిరుపేదలను ఉద్దేశించి, స్వచ్ఛమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించబడింది. హెూప్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సహకారం మరియు సహాయం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పేదవారి హృదయాలను తాకుతూ, వారికి ఆహారం మాత్రమే కాదు, గౌరవం మరియు ప్రేమను కూడా అందించారు. సామాజిక విలువలు: ఈ పెళ్లి రోజు ప్రత్యేక కార్యక్రమం, నిజంగా సామాజిక సేవను ముందుకు తీసుకెళ్లడానికి మద్దతుగా నిలిచింది. పద్మారావు గారు మరియు పుష్ప సూర్య సత్య గారు తమ జీవితంలో ఈ విధమైన దాతృత్వ కార్యక్రమాలను ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. వారి ఉద్దేశం, నిరుపేదలకు అండగా నిలిచి, అందరికీ ఒకటి అవగాహన కలిగించడం, ఆహారం అందించడం కాకుండా వారి జీవితాలలో సంతోషాన్ని కూడా పంచడం. పరిసరాలపై అభిమానం: పొదిలి పరిసర ప్రాంతంలో తిరుగుతున్న నిరుపేదలకు అందించిన భోజనం, సామాజిక మార్పునకు ఒక చిన్న అడుగుగా భావించవచ్చు. ఇది ఇతరులకు కూడా ప్రేరణగా మారింది. ఇది ఎంతగానో ప్రేరేపిస్తుంది: అమ్మ దీవెన ఫౌండేషన్ మరియు హెూప్ ఫౌండేషన్ లో భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడటం, రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక సేవలపై దృష్టిని కేంద్రీకరించేందుకు ప్రేరణను కలిగిస్తుంది. ఈ కార్యక్రమం, సమాజం కోసం చల్లగా మారే మార్గాలను ప్రతిబింబిస్తుంది.

## అంతర్గం తాసిల్దార్ చొరవతో ప్రధాన చౌరస్తా వద్ద ప్రమాద సూచికలు ఏర్పరిచిన - ఆర్ అండ్ బి శాఖ....





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే 28. అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తా నుండి వివిధ గ్రామాల వారు నిత్యవసర పనుల నిమిత్తం, ఇతర గ్రామాలకు పట్టణాలకు వెళ్లడం జరుగుతుంది. కావున ప్రధాన చౌరస్తా మూల మలుపుల వద్ద వాహనాలు అతిగ వేగంతో రావడంతో ప్రమాదాలు జరగడం జరుగుతుందని, ప్రయాణికులు వారి ఆవేదనను అంతర్గం తాసిల్దార్ కు విన్నపించగా దీనికి స్పందించిన అంతర్గం తాసిల్దార్ ఆర్ అండ్ బి శాఖ అధికారులతో మాట్లాడి ప్రమాదాలు జరగకుండా, ప్రధాన చౌరస్తా వద్ద నాలుగు దిక్కుల ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి అంతర్గాం మండలంలోని ప్రజలు అంతర్గాం తాసిల్దార్ తూమూ రవీందర్ కు ప్రత్యేక తెలుపుతున్నట్టు ప్రయాణికులు మండలంలోని ప్రజలు వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## వర్షా కాలం లో తీసుకోవలసిన జాగ్రత్తల పై సంసిద్ధత కొరకు, జిల్లా అధికారుల సమన్వయ సమావేశం...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే 28. జిల్లా సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో వర్షా కాలం లో తీసుకోవలసిన జాగ్రత్తల పై సంసిద్ధత కొరకు జిల్లా అధికారుల సమన్వయ సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. జి అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారు మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ల వారిగా, వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించి సీజనల్ వ్యాధులను నివారించాలి అని అన్నారు. బహిరంగ మలవిసర్జన చేయరాదు అని అన్నారు. బయటి ఆహార పదార్థాలు, జ్యూస్ లు త్రాగ కూడదు అని, ఇలా చేయడం వల్ల ఈగల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించ వచ్చు అని అన్నారు. మగ ఆరోగ్య కార్య కర్త ద్వారా గ్రామాలలో తినుబండారాలు తయారు చేసేవారిని , అమ్మే వారిని గుర్తించి, వారికి ఆరోగ్య పరీక్షలు చేయించి, వాళ్ళు ఏదైనా వ్యాధికి క్యారియర్ గా ఉన్నచో గుర్తించి చికిత్స అందిస్తాం అని అన్నారు. నీరు నిల్వ కుండా చూసుకోవాలి అని అన్నారు. వారంకు రెండు రోజులు డ్రై డే పాటించాలి అని అన్నారు. దోమలు పెరిగే అవకాశం గల నీటి నిల్వలను గుర్తించాలి అని, వాటిని పూడ్చాలి అని, వ్యక్తి గత జాగ్రత్తలు తీసుకోవాలి అంటే మేష్ లను డోర్స్, కిటికీలకు పెట్టించు కోవాలి, శరీరాన్ని పూర్తిగా కప్పివుంచే దుస్తులు ధరించాలి, జ్వరం వచ్చిన వారిని దోమ తెర లో వుంచాలి, అపుడు వారిని దోమ కుట్టదు కావున ఇతరులకు వ్యాధి వ్యాప్తి చెందదు, సాయంత్రం సమయం లో ఆరు బయట తిరుగ కూడదు అని, ఈ కాలం లో జ్వరం వచ్చిన యెడల నొప్పి గోలీలు వాడకూడదు ఇది ప్రమాదం అని, డాక్టర్ లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి అని, కొన్ని రాష్ట్రాలలో కరోనా ప్రబులు తున్నది కావున సోషల్ డిస్టెన్స్ పాటించాలి, చేతులను తరుచూ పరిశుభ్ర పరుచుకోవాలని అని, రెండు పొరలు గల క్లాత్ మాస్క్ లు వాడాలి అని, ప్రోటీన్ ఎక్కువ గా వున్న ఆహారం ను తీసుకోవాలి అని అన్నారు. వీర బుచ్చయ్య డి.పి. ఓ. మాట్లాడుతూ, పారి శుద్ధ కార్య క్రమాలు నిర్వహించుటకు ఒక స్పెషల్ డ్రైవ్ చేయాలని, తగినంత బీచింగ్ పౌడర్ బ్యాగులను నిల్వ వుంచుకాలి అని అన్నారు. జి. శ్రీనివాసు ఆర్. డబ్లు. ఎస్.- ఇ. ఇ. మాట్లాడుతూ, పైప్ లీకేజీల ను గుర్తించి పైప్ లైన్ లోని నీరు కలుషితం కాకుండా మరమ్మతులు చెట్టాలి అని అన్నారు. ఇతర జిల్లా అధికారులు, ప్రోగ్రాం అధికారులు డా. బి. శ్రీ రాములు, డా.రాజమౌళి, డా. కె వి సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్, మున్సిపల్ కమిషనర్ లు, ఎం పి డి ఓలు, ఎం పి ఓ లు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ
## పశువుల అక్రమ రవాణా నివారణపై అప్రమత్తంగా ఉండాలి



చొప్పదండి,(జనం రిపోర్టర్) :చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును బుధవారం రోజున కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ..ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ గర్వించతగిన గొప్ప వ్యక్తి సురవరం జయంతి మండలంలో ఘనంగా నిర్వహణ

కరీంనగర్ జిల్లా / మే 28 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం గర్వించదగిన వ్యక్తి సురవరం ప్రతాపరెడ్డి ఆయన జర్నలిస్టు రంగానికి వన్నెతెచ్చిన సీనియర్ పాత్రికేయుడు గోల్కొండ పత్రిక సంపాదకుడు సురవరం ప్రతాపరెడ్డి129వ జయంతి వేడుకలు బుధవారం శంకరపట్నం మండలం కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం వద్ద శంకరపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోరేం శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురవరం ప్రతాపరెడ్డి, చిత్రపటానికి తాసిల్దార్ సురేఖ ,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్ ఏ ఎస్ ఐ సుధాకర్, మాజీ ప్రజా ప్రతినిధులు దొంగల రాములు, గట్టు తిరుపతి గౌడ్,గాండ్ల తిరుపతి,మోత్కూరి సమ్మయ్య, జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొరిమి వెంకటస్వామి,,దేవునూరి రవీందర్,, బూర్ల వెంకటేష్, నేరెళ్ల సంతోష్, కొరిమి సంతోష్, కత్తెరమళ్ళ కిరణ్,చింతం వెంకటేష్, గొర్ల అనిల్, తాళ్లపల్లి సాగర్, ఎల్కపల్లి సుధీర్, సంపత్ రెడ్డి, రాకేష్, తుమ్మ సుధాకర్, సురేష్, ప్రణదీప్, రంజిత్, తిరుపతి, అనిత్, గట్టయ్య, నరేష్, పోచయ్య,లు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో అదనపు గదుల కు భూమి పూజ నిర్వహణ

**ముఖ్యఅతిథులు : పాఠశాల కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ దంపతులు**

తిరుపతి జిల్లా, గూడూరు..స్థానిక సంయుక్త నగర్ లో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో 28వ తేది న బుధవారం పాఠశాల లో అదనపు గదులకు భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యక్షులు మల్లెమాల మురళి రెడ్డి, పాఠశాల కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ దంపతులు, దువ్వూరు యుగంధర్ , డాక్టర్ జనార్ధన్ రెడ్డి , గూడూరు పుర ప్రముఖు లు , పాఠశాల కమిటీసభ్యులు, పాఠశాల హితహిస్యులు , ప్రధానాచార్యులు వి.రంగనా యకులు ఉపా ధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని పూజా కార్యక్రమం విజయ వంతం చేశారు.

## కీ-శే నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్, వారి సిబ్బంది

తిరుపతి జిల్లా, గూడూరు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు, తేది 28 బుధవారం న గూడూరు పురపాలక సంఘ కార్యాలయం నందు కీ-నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, గూడూరు పురపాలక సంఘం కార్యాలయం వారు నివాళులు అర్పించినారు.

## ప్రగతి సేవ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేదలైన 15 కుటుంబాల వారికి18 రకాల ఫలసరుకుల పంపిణీ

దాత : పొణకా మల్లికార్జున్ రెడ్డి

): తిరుపతి జిల్లా, గూడూరు, ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో 28 వ తేదిన బుధవారం ఉదయం10 గంటలకు బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ నందు కీర్తిశేషులు పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో నిరుపేదలైన15 కుటుంబాలకు18 రకాల పలసరుకులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ లైఫ్ టైం ప్రాజెక్ట్ గా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన పొనకా మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాత్రమే కాక ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని పేదవారికి కుట్టు మిషన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీకి కూడా ఆర్థిక సాయం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వాస్తు సిద్ధాంతి వల్లమేటి మోహన్ గారు మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ తన నాలుగేళ్ల ప్రస్థానంలో అన్ని రకాల , అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిం చిందని ,ఈ సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మూడు పువ్వులు ఆరుకాయలుగా విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు , వాకాటి రామ్మో హన్రావు , పిడి కరిముల్లా , టీచర్ మామడూరు రాధయ్య , కుమార్ నాయుడు, కోట వెంక టేశ్వర్లు , కృష్ణారెడ్డి , నాగరాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీ కి పౌష్టిక ఆహారం పంపిణీ

వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ జన్మదినం సందర్భంగా

గర్భిణీ స్త్రీ కి పౌష్టిక ఆహారం పంపిణీ రామగుండం కార్పొరేషన్ లోని గోదావరిఖని బాపూజీనగర్ లో గర్భిణి మహిళలకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ జన్మదినం సందర్భంగా మంగళవారం సాయంత్రం పౌష్టిక ఆహారం సంబంధించిన వస్తువులను అమ్మ పరివార్ స్వచ్ఛ సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. గర్భిణీ తో ఉన్న మహిళలు పౌష్టిక ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీ తో ఉన్న ప్రతి మహిళ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమ్మ పరివర్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. నిస్సహాయ పిల్లలకు ఆశ్రయం ఇవ్వడం కాకుండా ప్రతిరోజు నిస్సహాయులకు, నిర్భాగ్యులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్న సంస్థ బాధ్యులందరికీ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో అమ్మ పరివార్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారి సహస్ర, అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, అంగన్వాడి టీచర్ రమా తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుల వీధి నాటక ప్రదర్శనతో ప్రజలకు అవగాహన

:తిరుపతి జిల్లా, గూడూరు.. గూడూరు పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఐసీటీసీ సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ జిల్లా, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు ఎస్ఏఆర్డి ఎస్ గూడూరు సీసీ పియు అధ్వ ర్యంలో రెడ్డప్ప జానపద కళాకారుల చేత వీధి నాటక ప్రదర్శన చేయించడం జరి గింది. ఈ సందర్భం గా ఏ.ఆర్.టి మెడికల్ ఆఫీసర్ ఎస్ కె.ఇస్మాయిల్ మాట్లాడు తూ హెచ్ఐ వి కేవలం 4 మార్గాల ద్వారా మాత్ర మే వస్తుంది అని 1.సురక్షితం కానీ లైంగిక సంబంధాల ద్వారా, 2. కలుషి త సూదులు, సిరంజిల ద్వారా,3. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు, 4. కలుషిత రక్త మార్పిడి ద్వారా అలాగే హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తల గురించి కళాకా రులు చాలా చక్కగా జానపద పాటల చేత వివ రించారు అలాగే హెచ్ఐవి యాక్టు 2017 హెచ్ఐవి చట్టం గురించి వివరించారు హెచ్ఐవి గురించి ఎలాంటి సందేహం ఉన్న 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలను అడగొ చ్చని జానపద కళాకారులు వివరించారు. ఈ కార్యక్రమా నికి ఐసీటీసీ కౌన్సిలర్ విజయ కుమార్, ప్రకాష్ ఎస్ఏఆర్డిఎస్ ప్రాజెక్టు మేనేజర్ జయ చంద్ర, లాబ్ టెక్నీషియన్ జయ లక్ష్మీ , మాధవి ఎస్ఏఆర్డిఎస్ సిబ్బం ది, మన సాంస్కృతి కల సమ స్త కళాకారులు బృందం

## స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళులర్పించిన పట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయదుర్గ.,,

పోలవరం /పోలవరం మండలంకొత్తపట్టిసం గ్రామ పంచాయతీలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు సర్పంచ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి సాటి చెప్పి, మహిళలకు సమాన హక్కులు కల్పించి మహిళలకు పెద్దపీట వేసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ అని సర్పంచ్ మైగాపుల విజయదుర్గ అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మైగాపుల విజయదుర్గ, ఎంపీటీసీ వలవల వరలక్ష్మి, ,కార్యదర్శి యస్ విజయలక్ష్మి, టిడిపి నాయకులు ప్రతివాడ శీను, కోడి శ్రీనివాస్, పంచాయతీ,సచివాలయ సిబ్బంది , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు..

ఎన్టీఆర్ కు నివాళులర్పించిన మండల అధ్యక్షుడు బొడ్డు కృష్ణ, ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు ,పార్టీ శ్రేణులు..

పోలవరం /):తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు పోలవరం మండల కేంద్రంలో బుధవారం టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం పంచాయతీ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎటుగట్టు సెంటర్లో స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి కేకును ఎంపీడీఓ సీహెచ్ శ్రీనివాస్ బాబు కట్ చేశారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీటు హాటు కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అందజేశారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు విస్తరింప చేసిన నాయకుడు ప్రజలకు కూడు, గూడు, గుడ్డ తీర్చడమే జీవితాశయంగా భావించి రెండు రూపాయలకే కేజీ బియ్యం ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు వంటి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల కోసం పరిపాలన అందించిన మహా నాయకుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి నునకాని రాంబాబు, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పిల్లి నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ మంగినకొండ, టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు కుంచే దొరబాబు, జల్లేపల్లి నరసింహమూర్తి, పట్టిసీమ సర్పంచ్ శ్రీరామ్ మూర్తి, ఆకుల రాజా, తెల్లం సూర్యచంద్రం,కుంజం సుభాషిని, ఎడ్ల వినోద్, ఉంద్రాజవరపు మూర్తి, ప్రతివాడ శ్రీను, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్లు దాటిన మర్రిచెట్టు తొలగింపు.

అశ్వరావుపేట పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ పనుల్లో భాగంగా పోలీస్ స్టేషన్ ముందు భాగంలో ఉన్న సుమారు 100 సంవత్సరాలుగా పై బడిన మర్రి చెట్టును బుధవారం తొలగించారు పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎంతోమంది ప్రజలు వారి అవసరాలను బట్టి పోలీస్ ఉన్నతాధికారులను కలవాలనుకున్న చెట్టు కింద సేద తీర్చుకునేవారు రోడ్డు విస్తరణ పనుల భాగంగా తొలగించడం స్టేషన్కు వచ్చే ప్రజలకు సేదతీర్చుకునే వారు ఇప్పుడు సేదా తీర్చుకునే అవకాశం లేకుండా పోయింది గత అనేక సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్ ముందు భాగంలో రోడ్డు ప్రక్కన ఈ భారీ వృక్షం ఉండడం వల్ల ఎండాకాలంలో వాన కాలంలో సైతం ప్రజలు చెట్టు కింద నిలబడి ఉండేవారు రోడ్డు పనుల నిమిత్తం ఒక్కసారిగా చెట్టు తొలగించడంతో పట్టణమంతా బోసిపోయినట్టు ఉంది ముఖ్యంగా ఏడాది నుంచి జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో రాజకీయ ఇబ్బందులు ప్రభుత్వాలు మారటం లాంటి సంఘటనలతో కొన్ని నెలలపాటు పనులు నిలిచిపోయాయి అంతేకాకుండా రోడ్డుకి ఇరుపక్కల చిరు వ్యాపారులు ఇతర సముదాయాలు ఇబ్బంది గురయ్యారు ఇబ్బందులతో పనులు జరగకుండా కొంత జాప్యంజరిగింది ఏదిఏమైనాప్పటికీ గత ఐదు రోజులుగా సిఐ పింగళి నాగరాజు రెడ్డి ప్రత్యేక రింగ్ రోడ్డు సెంటర్ నుండి అతిథిగృహం భద్రాచలం రోడ్డు లలో అందరికీ ఆమోగ్యమైన విధంగా రోడ్డు విస్తరణ పనులను ఎవరికి ఇబ్బంది కలక్కుండా దగ్గరుండి నిర్వహణ పనులు సహజంగా జరిగే విధంగా చర్యలు చేపట్టడంతో కొంతమేరకు సులువు అయింది గత నాలుగు రోజులుగా ఉద్రిక్త పరిస్థితుల మధ్య రోడ్డు విస్తరణ పనులు పోలీస్ ప్రహరాల మధ్య జరిగాయి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న అనేకమంది చిరు వ్యాపారులు ఎదుర్కొన్నారు ఎన్నో ఏళ్లుగా ఆయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న అనేకమంది రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది ముఖ్యంగా రింగురోడ్డు సెంటర్లోనే ప్రభుత్వ కార్యాలయాల ఉండటం రోడ్డు విస్తరణ పనులకు సులువుగా అయిందని చెప్పవచ్చు ముఖ్యంగా పట్టణంలోని రోడ్డు పక్కన ఉన్న పెద్ద పెద్ద చెట్లను తొలగించడం వలన పట్టణమంతా బోసిపోయినట్లు అయింది

## పెరుమాళ్ రెడ్డి బావమరిది కర్మ క్రియలకు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

:తొట్టంబేడు మండలం సింగమాల గ్రామంలో పెరుమాళ్ రెడ్డి బావమరిది కీ:శే: షణ్ముఖ శివ కర్మ క్రియలకు పాల్గొన్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండలం ఎంపీపీ ఉన్నాం నిర్మలమ్మ, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు శ్రీవారి సురేష్, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్,మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంటా ఉదయ్ కుమార్,రామచంద్ర రెడ్డి, షేక్ జూమ్లేష భాయ్, ముని సకుమార్ తదితరులు సంతాపం తెలియజేశారు.

## 6న కౌకుంట్ల మండల కేంద్రంలో ఉచిత కంటి పరీక్ష శిబిరము..

యోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో వచ్చే నెల 3న కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరము నిర్వహించనున్నారు. ఈ శిబిరంలో కంటి చూపు బాధితులు చూపు మందగించడం దగ్గర చూపు దూరపు చూపు కంటి పొరలు తో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 సంవత్సరాల పైబడ్డ వారు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కంటి నిపుణులచే పరీక్షలు నిర్వహించుకుని వారి సలహా సూచనలతో కంటి పొరలు ఉన్నవారికి కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. వారిని సొంత వాహనంలో తీసుకెళ్లి భోజన వసతులు కల్పిస్తారు. ఆపరేషన్ అనంతరం వారి వాహనంలో గమ్యస్థానానికి కౌకుంట్ల గ్రామానికి తీసుకొని వస్తారు. ఈ అవకాశాన్ని కంటి చూపు బాధితులు వినియోగించుకోవాలని క్యాంప్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డ్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రాగలరని తెలియజేయడమైనది. ఈ శిబిరము కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడును. కౌకుంట్ల గ్రామ ప్రజలు యువకుల ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించడం జరిగినది కావున మండల పరిసర గ్రామాల కంటి చూపు బాధితులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగలరని ఆయన కోరారు.

## స్నేహితునికి కన్నీటి వీడ్కోలు..

): దేవరకద్ర మండల కేంద్రంలో బుధవారం ఉదయం గ్రామానికి చెందిన చెన్నకేశవరెడ్డి ఆకస్మిక మృతి పట్ల అతని స్నేహితులు అందరూ కూడా ఒక్కసారి షాక్ కు గురయ్యారు. చెన్నకేశవరెడ్డి అనే యువకుడు అందరితో కలిసిమెలిసి అందరిని నవ్విస్తూ స్నేహితుల మధ్య ఉండేవాడు. అలాంటి యువకుడు నేడు మృతి చెందడం చాలా బాధాకరంగా ఉన్నదని అతని స్నేహితులందరూ కూడా కన్నీరు మున్నీరు లయారు. చెన్నకేశవరెడ్డి అయ్యప్ప స్వామి భక్తుడు అలాంటి రెడ్డి అయ్యప్ప స్వామి జన్మ రోజే మృతి చెందడం అటు స్వాములనుకూడా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. స్నేహితులందరూ కూడా శోక సముద్రంలో మునిగిపోయారు. స్నేహితుల మధ్య చెన్నకేశవరెడ్డి అంత్యక్రియలు కన్నీటి వీడ్కోలు మధ్య కొనసాగాయి. చెన్నకేశవరెడ్డి అంత్యక్రియలో అతని స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పేటలో చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జనార్ధన్

హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డి పేట గ్రామంలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ పోతిరెడ్డి పేట ఆధ్వర్యంలో బుధవారం నిర్వహిస్తున్న చందుపట్ల వెంకటేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన తండ్రి తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు యువతలో మంచి క్రమశిక్షణను, ఐకమత్యాన్ని పెంపొందించడంతో పాటు,వారు శారీరకంగా దృఢత్వాన్ని కలిగి, మానసికంగా పరిపక్వతను పొంది, సమాజాభివృద్ధికి తమ వంతుగా తోడ్పాటు అందించడానికి ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడినారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరందాములు, ఉపసర్పంచ్ చందుపట్ల రాజేందర్,మంతెన సురేందర్ ,చందుపట్ల రాజీరు, మామిడి రమేష్ , టీమ్స్ కెప్టెన్లు బో ల్లె వేణి రాజు, బోళ్ల ప్రశాంత్, కంకణాల అంజి,తమ్మ ప్రదీప్,రాచర్ల సుమన్, బన్నీ, గ్రామస్తులు మంతెన శ్రీనివాస్, జూపాక వెంకటేశ్వర్లు, కంకణాల అజయ్, తమ్మ రమేష్, గోగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర తీర్మానం ప్రవేశ పెట్టిన సీఎం చంద్రబాబు



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర తీర్మానం ప్రవేశ పెట్టారు. రెండు నిమిషాలు మౌనంగా మెడిటేషన్ చేసి తీర్మానాన్ని బలపరచమని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ యుగంలో ఉన్నాం.. వత్తిడితో ఉన్నాం.. గత ఐదేళ్లలో పార్టీ కార్యకర్తలు ఎంతో ఇబ్బంది పడ్డారు అని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకుని, సాధన చేయాలి అని సూచించారు. 11వ అంతర్జాతీయ యోగాను ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా పెట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోరారు.. జూన్ 27వ తేదీన విశాఖపట్నంలో జరిగే యోగా డే చారిత్రక ఘటన.. ప్రతి ఒక్కరూ యోగను తమ జీవితంలో భాగం చేసుకోవాలి అన్నారు. ఇక, వేద కాలం నుంచి యోగా శాస్త్రం ఉంది.. పతంజలి మహర్షి మనకు అద్భుతమైన యోగాను ఇచ్చారు అని సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే, సులువైన ఆసనాలతో యోగా ప్రాక్టీస్ చేసి మనం ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవచ్చు అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. 177 దేశాల్లో యోగాను పాట్టిస్తున్నారు.. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రధాని మోడీ ఆమోదింపజేశారని తెలిపారు. యోగాతో సరికొత్త రికార్డు స్థాపించ బోతున్నాం.. ఇప్పటికే 28 లక్షల మంది రిజిస్టర్ చేయించుకున్నారు.. మాస్టర్ ట్రైనర్లను తయారు చేసాం.. మండల, గ్రామ స్థాయితో పాటు పర్యాటక ప్రదేశాలలో కూడా యోగాపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం అని చంద్రబాబు అన్నారు.ద

## కులం వల్ల ఎవరికి సమాజంలో గుర్తింపు రాలేదు..



**హైదరాబాద్, :** బంజారాహిల్స్ లోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో గురుకులాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం అంటే గాలి నుంచి ఉడి పడలేదు అన్నారు. మీ మధ్యలో ఉంట .. మీతోనే ఉంటానని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఆశీర్వదించారు.. అట్లా అయిన నేను ముఖ్యమంత్రి.. ఇక, మొదటి 25 ఏళ్ల కష్టపడితే.. మరో 75 ఏళ్లు సంతోషంగా ఉండొచ్చు అన్నారు. అట్రాక్షన్ లో పడి లైఫ్ డివిఏట్ కాకండి అని సూచించారు. అలాగే, మీ తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి తేకండి.. నేను చదివింది అంతా ప్రభుత్వ స్కూల్ లోనే.. ప్రైవేట్ స్కూల్ లో ఎక్కువ మంది చదువుతున్నారు.. మనం విశ్లేషణ చేసుకోవాలి.. ఖాసిం మా ఊరు అతను.. ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ అయ్యాడు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, కేసీఆర్ దళితులను అవమానించారు.. కానీ, ఇప్పుడు మా గడ్డం ప్రసాద్ కుమార్ నీ మైక్ అడిగి మాట్లాడేలా చేసింది మేము అని సీఎం రేవంత్ చెప్పారు. అక్కడ తప్పించుకున్నా.. ఇక్కడ తప్పించుకోలేక పోయాడు కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మక కలిగించాలని సూచించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉంది.. అందరూ జీవితంలో రాణించేలా చదువుకోండి.. పిలిస్తే పలికేలా నేను ఉంటా.. పని చేస్తా.. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. అలాగే, ప్రజా ప్రభుత్వంలో దళిత బిడ్డలకు పట్టంకట్టాం.. కులం వల్ల ఎవరికీ సమాజంలో గుర్తింపు రాలేని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## లోకేష్‌కి కీలక పదవి..! మహానాడులో ప్రతిపాదన



**అమరావతి,:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్‌కి.. ఈ సారి పార్టీలో కీలకమైన బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ సాగుతోంది.. ఇక, మహానాడులో ఈ రోజు కీలక పరిణామాలకు అవకాశాలు ఉన్నట్టుగా తెలుస్తోంది.. ఎందుకంటే.. ఈ రోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక, ప్రమాణస్వీకారం అన్ని జరిగిపోనున్నాయి.. అయితే, మహానాడు వేదికగా మంత్రి నారా లోకేష్ కు కీలక పదవి ఇవ్వాలని ప్రతిపాదించారు సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర.. లోకేష్‌కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని మినీ మహానాడులో తాము తీర్మానించామని.. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చెప్పారు ధూళిపాళ్ల నరేంద్ర.. పార్టీ నేతలు, శ్రేణులు, అందరూ కోరుకుంటున్న విధంగా లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని సీఎం చంద్రబాబును కోరారు నరేంద్ర.. కాగా, ఇప్పటికే వరకు టీడీపీలో జాతీయ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, పొలిట్‌బ్యూరో, ఏపీ, తెలంగాణకు పార్టీ అధ్యక్షులు ఇలా కీలక పదవులు ఉన్నాయి.. అయితే, నారా లోకేష్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌ను చేయాలన్న డిమాండ్ ఉండడం.. ప్రతిపాదనలు కూడా చేయడంతో.. ఇప్పుడు పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది ఉత్కంఠగా మారింది.. కాగా, కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని మహానాడులో ప్రకటించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. ఇదే సమయంలో లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు అని ప్రశంసలు కురిపించిన విషయం విదితమే.. ఇక, టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికి అప్పుడు ప్రజాఅభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు సీఎం చంద్రబాబు నాయుడు..

## ఆపరేషన్ సింధూర్ లోగోను రూపొందించింది వీరే

**న్యూఢిల్లీ,:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న భారత సైన్యం పాకిస్తాన్‌పై 'ఆపరేషన్ సింధూర్'




ప్రారంభించింది. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాక్ కు తగిన బుద్ధి చెప్పింది. పాకిస్తాన్‌పై భారత్ తీసుకున్న చర్య గురించి చర్చతో పాటు, ఈ ఆపరేషన్ లోగో రూపకల్పన కూడా ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి రేపింది. కోట్లాది మంది భారతీయుల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచిన ఆపరేషన్ సింధూర్ లోగో ఎవరు రూపొందించి ఉంటారబ్బా అని సెర్చ్ చేయడం ప్రారంభించారు. అయితే ఈ లోగోను రూపొందించింది అడ్వర్టైసింగ్ ప్రొఫెషనల్స్, బ్రాండింగ్ కంపెనీలు అనుకుంటే పొరపాటే. ఈ లోగోను ఇద్దరు భారత ఆర్మీ సైనికులు రూపొందించారు. ఆపరేషన్ సిందూర్ లోగోను లెఫ్టినెంట్ కల్నల్ హర్ష్ గుప్తా, హవల్దార్ సురేందర్ సింగ్ రూపొందించారు. ఈ లోగో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. మే 7న, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ ఒక ఆపరేషన్ ప్రారంభించింది. లక్షిత దాడులు జరిగిన వెంటనే, భారత సైన్యం సోషల్ మీడియాలో ఆపరేషన్ సిందూర్ గురించి వెల్లడిస్తూ ఒక పోస్ట్ పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ద్వారా ఆపరేషన్ సింధూర్ లోగోను కూడా బహిరంగపరిచారు. ఆపరేషన్ సింధూర్ లోగోను మొదట సోషల్ మీడియాలో మే 7న తెల్లవారుజామున 1.51 గంటలకు పోస్ట్ చేశారు. లోగోలో త్యాగం, జాతీయ గర్వాన్ని సూచించే సింధూర గిన్నె ఉంటుంది. సిందూరంలోని "ఓ" అనేది సాంప్రదాయ సింధూర గిన్నె నుంచి తీసుకున్నారు. ఇది వివాహిత హిందూ మహిళల పవిత్ర చిహ్నం. దాని ముదురు ఎరుపు రంగు త్యాగం, న్యాయం, జాతీయ గర్వం గురించి చెబుతుంది.

# ఏఐ పరిస్థితి ఇంతే!.. ఉద్యోగులకు భయమేల



గత కొంతకాలంగా ఉద్యోగులను భయపెడుతున్న ఒకే ఒక అంశం ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) టెక్నాలజీ. దీనివల్ల ఉద్యోగాలు పోతాయని, ప్రపంచంలోని చాలా దేశాల్లో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుందని.. కొందరు నిపుణులు కూడా వెల్లడించారు. ఇందులో ఏ మాత్రం నిజం ఉంది?, నిజంగానే ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయా?, నివేదికలు ఏం చెబుతున్నాయనే.. విషయాలను ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం. ఏఐ దాదాపు అన్ని రంగాల్లోనూ.. సంచనలం సృష్టించింది. దీంతో చాలామంది భయపడ్డారు. అయితే ప్రస్తుతం కొన్ని నివేదికలు మాత్రం ఊహించినదానికి భిన్నంగా ఉన్నాయని, ఉద్యోగాలు ఎక్కడికీ పోవని చెబుతున్నాయి. అమెరికా డేటా.. ఏఐ ఉన్నప్పటికీ ఏడాదిలో ఇంటర్?ప్రిటేషన్?, ట్రాన్స్?లేషన్?కి సంబంధించిన ఉద్యోగాలు ఏడు శాతం పెరిగాయని చెబుతోంది. మనుషులను ఏఐ రీప్లేస్ చేస్తుందని చెప్పిన కంపెనీలు కూడా.. ఇప్పుడు మనిషి అవసరం ఖచ్చితంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి. సగటు ఉద్యోగులతో పోలిస్తే.. ఫ్రెషర్లు ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అమెరికా డేటా వెల్లడించింది. ఏఐ రాకముందు కూడా ఫ్రెషర్స్ ఈ పరిస్థితులనే ఎదుర్కొన్నారు. అయితే ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను నేర్చుకున్నవారికి తప్పకుండా ఉద్యోగాలు లభించకుండా ఉండే అవకాశం లేదు. చాలా కంపెనీలు ఏఐలను ఎంట్రీ లెవెల్ ఉద్యోగులు చేసే పనుల్లో ఉపయోగిస్తున్నాయి. మొత్తం మీద అమెరికాలో ఉద్యోగులు లభించని ఫ్రెషర్స్ కేవలం నాలుగు శాతం మంది మాత్రమే ఉన్నారు. యూఎస్‌ఏలో మాత్రమే కాకుండా.. ఇతర దేశాల్లో కూడా ప్రెషర్స్ పరిస్థితి ఇలాగే ఉంది. పరిస్థితులను చూస్తుంటే.. నిరుద్యోగులు పెరగడానికి లేదా ఉద్యోగాలు లభించకపోవడానికి కేవలం ఏఐ మాత్రమే కారణం చెప్పడానికి ఆస్కారం లేదు. బ్రిటన్, జపాన్ వంటి దేశాల్లో ఏఐ ఉన్నప్పటికీ.. ఉద్యోగుల జీతాలు కూడా భారీగానే పెరుగుతున్నాయి. దీన్నిబట్టి చూస్తుంటే.. ఉద్యోగులను తొలగించాలనే ఉద్దేశ్యం దాదాపు కంపెనీలకు లేదు, అంతే కాకుండా వారికి మంచి జీతాలను ఇవ్వడానికి కూడా ఏ మాత్రం వెనుకడుగు వేయడం లేదని స్పష్టంగా తెలుస్తోంది. దిగ్గజ కంపెనీలన్నీ.. ప్రతి ఆపరేషన్?లోనూ ఏఐలను తీసుకొస్తామని చెబుతూనే ఉన్నాయి. అయితే ముఖ్యమైన పనులకు మాత్రం ఏఐలను ఉపయోగించడం లేదు. అమెరికాలో కేవలం 10 శాతం కంపెనీలు మాత్రమే ఏఐలను గూడ్స్ అండ్ సర్వీస్ కోసం విరివిగా వాడుతున్నారని తెలుస్తోంది. ఒకవేళ కంపెనీలు ఏఐలను తీసుకున్నప్పటికీ.. ఉద్యోగులను వదులుకోవడానికి మాత్రం సిద్ధంగా లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఏఐ మనిషిని రీప్లేస్ చేయదు,



మనిషితో కలిసి పనిచేస్తుంది, పని వేగంగా జరగడానికి సహాయం చేస్తుంది. కాబట్టి ఏఐ వల్ల ఉద్యోగాలు భారీగా పోతాయనేది కేవలం ఓ అపోహ మాత్రమే. ప్రస్తుతానికి ఉద్యోగులు నిశ్చితంగా ఉండవచ్చు, అయితే.. మారుతున్న ప్రపంచంలో మనగలగాలి అంటే.. టెక్నాలజీలో ,ముందుండాలన్న విషయాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోకూడదు.

# ఏఐకి సవాళ్ల స్వాగతం

### నిపుణులు, పెట్టుబడుల కొరతతో ఇబ్బందులు
### చిన్న నగరాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ వంటి సదుపాయాల కొరత
### డేటానే కీలకం కావటంతో సవాళ్లు విసురుతున్న సైబర్ నేరాలు
### ఉపాధిపై దెబ్బ, సామాజిక అసమానతలపై ఆందోళన

హైదరాబాద్: కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణలో.. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ సరికొత్త టెక్నాలజీని అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోంది. ఏఐ సిటీ నిర్మాణం, బిగ్‌డేటా, సైబర్ సెక్యూరిటీ వంటి టెక్నాలజీలకు ప్రభుత్వం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసింది. డేటా సైన్స్, నైపుణ్యం, పాలన, పరిశోధన, భాగస్వామ్యం, అనుసరణ అనే ఆరు అంశాలను మూల స్తంభాలుగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏఐ పాలసీని రూపొందించింది. అదే సమయంలో ఈ రంగంలో అనేక సవాళ్లు కూడా ఎదురవుతున్నాయి.

### నిపుణుల కొరత..

డేటా సైన్స్, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి రంగాలలో రాష్ట్రంలో నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో ఏఐ ప్రాజెక్టుల అమల్లో ఆలస్యంతోపాటు అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలతో పోటీ పడలేకపోతున్నామని రాష్ట్ర ఐటీ వర్గాలు చెబుతున్నాయి. ఏఐ అభివృద్ధిలో కీలకమైన అధిక కంప్యూటింగ్ శక్తి, హై-స్పీడ్ ఇంటర్నెట్, డేటా సెంటర్లు ద్వితీయ శ్రేణి నగరాల్లో అంతగా అభివృద్ధి చెందలేదు. దీంతో ఏఐ ఆవిష్కరణలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నాయి. ఏఐ వ్యవస్థలు పెద్ద ఎత్తున డేటాపై ఆధారపడుతుండటంతో గోప్యత, భద్రత అత్యంత కీలకంగా మారింది. డేటా ఉల్లంఘనలు, సైబర్ నేరాలు కూడా ఏఐ ఆచరణలో ప్రధాన సవాలుగా నిలుస్తున్నాయి.

### ఎగుమతులు, ఉపాధి కల్పన నేలచూపులు

కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు, ఈ రంగంలో కొత్త ఉద్యోగాల కల్పన వృద్ధిలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది. 2022-23లో ఐటీ ఎగుమతుల్లో రూ.57,706 కోట్ల పెరుగుదల నమోదు కాగా.. 2023-24లో రూ.26,948 కోట్ల పెరుగుదల మాత్రమే ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022-23లో ఐటీ రంగంలో కొత్తగా 1,27,594 ఉద్యోగాల కల్పన జరగ్గా, 2023-24లో 40,285కి పడిపోయాయి. ఈ తగ్గుదల ఏఐ సహా



ఐటీ రంగంలో కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో ఆటంకాలు సృష్టించిందనే వాదన వినిపిస్తోంది. ఏఐ ద్వారా ఆటోమేషన్ పెరిగి సంప్రదాయ ఉద్యోగాలు కోల్పోతామనే భయం ఐటీ ఉద్యోగుల్లో కనిపిస్తోంది.

### స్టార్టప్‌లు, ఆవిష్కరణలే కీలకం

రాష్ట్రంలో రిజిస్టర్ చేసుకున్న స్టార్టప్‌ల (6,873)లో సుమారు మూడు శాతం ఏఐ, ఎంఎల్ ఆధారిత స్టార్టప్‌లు (211) ఉన్నాయి. తెలంగాణ ఏఐ మిషన్ (టీ ఎయిమ్) ద్వారా 142 ఏఐ స్టార్టప్‌లకు మార్కెట్‌తో అనుసంధానం, ఆర్థిక సాయం, మార్గదర్శనం, అత్యాధునిక ఏఐ కంప్యూటింగ్ సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోంది. 2027 నాటికి 5 లక్షల మందికి (18-45 ఏళ్ల వయస్సు) ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.నాస్కామ్, మైక్రోసాఫ్ట్ తదితర సంస్థలతో కలిసి ఏటా 30 వేల మంది విద్యార్థులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఏఐని పాఠ్యాంశంగా చేర్చే ప్రణాళిక రూపొందిస్తోంది. ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని అందుబాటులోకి తేవడం, 12 భారతీయ భాషల్లో ఏఐ అప్లికేషన్ల అభివృద్ధి, ప్రభుత్వ సేవల్లో ఏఐ సాంకేతిక వినియోగాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2024లో తెలంగాణ ఐటీ ఎగుమతులు రూ.2.68 లక్షల కోట్లు కాగా, 2025లో ఇందులో ఏఐ రంగం వాటాను 5 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

### పెట్టుబడులు పెరిగితేనే ఫలితాలు

మనకు విస్తృతమైన ఇంజనీరింగ్ ప్రతిభా సంపద ఉన్నప్పటికీ డేటాసైన్స్, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో కీలక నైపుణ్యాల కొరతను ఎదుర్కొంటున్నాం. ద్వితీయ శ్రేణి నగరాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు లేకపోతే మనం ఏఐ ఫలితాలను అందుకోలేం. స్థానిక భాషలు, సంస్కృతి, స్థానిక అవసరాలకు అనుగుణంగా స్వదేశీ లార్జ్ లాంగ్వేజ్ మోడళ్లు (ఎల్‌ఎల్‌ఎం)లు, జనరేటివ్ ఏఐ మోడళ్లను అభివృద్ధి చేయడంలో కూడా మనం వెనుకబడి ఉన్నాం. ఏఐ వాతావరణం హైదరాబాద్ లాంటి నగరాలకే పరిమితం కాకుండా ఇంకా విస్తరించాలి. ఏఐ విప్లవాన్ని మన సొంత రీతిలో మనమే నిర్వచించుకోవాలి.

### ఏఐతో ఉద్యోగాలకు ముప్పు లేదు

ఏఐ వల్ల సంప్రదాయ ఉద్యోగాలకు ముప్పు ఉండదు. నెమ్మదిగా, పునరావృతమయ్యే పనులను వేగంగా పూర్తి చేసేందుకు ఏఐ సాంకేతికత ఉపయోగపడుతుంది. ఏఐ విప్లవానికి నాయకత్వం వహించే సామర్థ్యం మనకు ఉంది. కానీ ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్‌లో నిపుణుల కొరతను ఎదుర్కొంటున్నాం. ఇది రాత్రికి రాత్రే పరిష్కారమయ్యే సమస్య కాదు. నైపుణ్య శిక్షణ, ఆచరణాత్మక విధానాలు, నిరంతర పెట్టుబడులతోనే ఈ సమస్యను అధిగమించగలం. ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మాత్రమే ద్వితీయ శ్రేణి పట్టణాలు పరిమితం కాకుండా ఏఐ విప్లవంలో భాగస్వాములు కావాలి.

# బంగ్లాదేశ్‌లో ముసలం!



జవాబుదారీతనం లేని అధికారం అరాచకానికి దారితీస్తుంది. దేశ మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుంది. బంగ్లాదేశ్‌లో నిరుడు ఆగస్టు తిరుగుబాటు తర్వాత జరుగుతున్న పరిణామాలు గమనిస్తే ఈ అభిప్రాయం కలుగుతుంది. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, ఆర్థిక నిపుణుడు మహమ్మద్ యూనస్ ప్రధాన సలహాదారుగావున్న అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నది. ఒకపక్క సత్ప్రవర్తన లేని ప్రభుత్వోద్యోగులకు త్వరగా ఉద్వాసన పలికేవిధంగా సర్వీసు నిబంధనలు మార్చటం, మరోపక్క అరకొర జీతాలతో నెట్టుకొస్తున్న ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలివ్వటంలో విఫలం కావటం వగైరాలు అసంతృప్తికి దారితీసి నాలుగు రోజులుగా దేశవ్యాప్తంగా సమ్మె సాగుతోంది. ఈలోగా అమెరికా ఒత్తిడికి లొంగి లోపాయకారీగా సెయింట్ మార్టిన్స్ దీవిని కట్టబెట్టేందుకు యూనస్ పావులు కదిపారు. అంతేకాదు... దాని ఆదేశాలతో చిట్ట గాంగ్-రఖినే కారిడార్‌ను 'మానవతా సాయం' అందించటానికి వీలుగా అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండింటిపైనా దేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తంకావటంతో పాటు సైన్యం నుంచి సైతం వ్యతిరేకత వచ్చింది. పర్యవసానంగా పది నెలలకు పైగా బాధ్యత లేని అధికారం చలాయి స్తున్న ప్రభుత్వం చిక్కుల్లో పడింది. గత్యంతరంలేని స్థితిలో తన నిర్ణయాలను వెనక్కు తీసుకుంది. తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు దేశంలో వరస వైపరీత్యాలు చోటు చేసుకుంటున్నాయి. ఛాందసవాదులు కత్తులు కటార్లతో రోడ్లపైకొచ్చి ముస్లిం మహిళలు బురఖా ధరించాలని హుకుం జారీచేస్తూ హడావిడి మొదలుపెట్టారు. దాన్ని బేఖాతరు చేసిన మహిళలను నడిరోడ్డుపై దండించటం, జైళ్లపాలు చేయటం కొనసాగాయి. మైనారిటీ హిందువులపై దాడులు, దౌర్జన్యం, అక్రమ అరెస్టులు మామూలే. వీటని సరిదిద్దటానికి బదులు అంతా మీడియా సృష్టి అని యూనస్ దబాయింపులకు దిగారు. ఒకనాడు తూర్పు పాకిస్తాన్‌గా వున్న తమపై పాక్ పాలకుల అకృత్యాలను మరిచి, దాన్ని నెత్తినపెట్టుకోవటం మొదలుపెట్టారు. చైనాకు పోయి దాంతో మరింత సాన్నిహిత్యానికి ప్రయత్నించారు. దేశానికి పనికొచ్చేదేదో, ప్రయోజనకరమైనదేదో గ్రహించి నిర్ణయాలు తీసుకోవటం మాని భారత్‌ను చీకాకు పెట్టడమే లక్ష్యంగా యూనస్ వ్యవహారశైలివుంది. ఎల్లకాలమూ ఇలాగే సాగిపోతుందనుకుంటే చెల్లదు. పాత ప్రభుత్వం పతనమై పది నెలలు దాటుతున్నా ప్రభుత్వం ఎన్నికల గురించి ఆలోచించదేమన్న ప్రశ్నలు మొదలయ్యాయి. 2026 మధ్య వరకూ ఎన్నికలు జరిపే ఉద్దేశం లేదన్నట్టు యూనస్ ప్రభుత్వం ఈమధ్య లీకులిస్తుండగా,బంగ్లా ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ ఈ ఏడాది ఆఖరిలోగా ఎన్నికలు జరిగి తీరాలని నిర్దేశించారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకొస్తే తాము తిరిగి బ్యారక్‌లకు వెళ్లిపోతామని ఒక సభలో మాట్లా డుతూ ఆయన ప్రకటించారు. సహజంగానే ఇది యూనస్‌కు మింగుడు పడలేదు. అలాగని ప్రభు త్వాన్ని నడపటం ఆయనకు చేతకావటం లేదు. ప్రభుత్వంలోని మత ఛాందసవర్గం, విద్యార్థి నాయకులు చెప్పినట్టల్లా చేస్తూ ఆయన ఇప్పటికే ప్రతిష్ఠ పోగొట్టుకున్నారు. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్‌ను నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం ఆ బాపతే. బంగ్లా అధీనంలోవున్న సెయింట్ మార్టిన్స్ దీవి వ్యూహాత్మకంగా కీలకమైనది. బంగాళాఖాతంలో మన దేశం, మయన్మార్ కూడా దీనికి సమీపంగా ఉంటాయి. పదివేలమంది బంగ్లా పౌరులు నివసించే ఈ దీవిలో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవాలని అమెరికా ఏనాటి నుంచో కలలుగంటున్నది. హిందూ మహా సముద్రంలో డీగో గార్షియా దీవిలో స్థావరం ఉన్నా, బంగాళాఖాతంలో లేని లోటు దాన్ని పీడిస్తోంది. ఈ దీవిపై అమెరికా మాత్రమే కాదు... చైనా కన్ను కూడా పడింది. మయన్మార్ సైతం వీలైతే దాన్ని గుప్పెట్లో పెట్టుకోవాలని చూస్తోంది. అంతర్జాతీయ సాగర చట్టాల ట్రిబ్యునల్ 2012లో ఈ దీవి బంగ్లాదేశ్‌కు చెందుతుందని, 12 నాటికల్ మైళ్ల మేర ప్రాంతం ఆ దేశానిదేనని తీర్పునిచ్చినా అడపా దడపా మయన్మార్‌తో సమస్యలు తప్పడం లేదు. ఆ దేశ సైన్యం అక్కడ మసిలే బంగ్లా పౌరులను అపహరించటం, కాల్పులు జరపటం రివాజుగా మారింది. దీన్ని అమెరికాకూ లేదా చైనాకూ అప్పగిస్తే మన దేశ భద్రతకు ముప్పు కలుగుతుంది. కానీ యూనస్ భారత్‌పై వ్యతిరేకతతో ఈ దీవిని అమెరికాకు అప్పగించాలనుకున్నారు. ఈ ప్రతిపాదనను కూడా బంగ్లా సైన్యం తీవ్రంగా వ్యతిరేకించింది. దేశ భవిష్యత్తును నిర్దేశించే ఇలాంటి కీలక నిర్ణయాలు ఎన్నికైన ప్రభుత్వానికే వదలాలని సూచించింది. అలాగే చిట్టగాంగ్-రఖినే కారిడార్ విషయంలోనూ సైన్యం పట్టుదలతో ఉంది. మయన్మార్‌లో సైనిక ముఠా ప్రభుత్వ దాడుల్లో చిక్కుకున్న రఖినే ప్రాంతానికి నిత్యావసరాలు, మందులు, ఆహారం అందించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిన మాట వాస్తవం. అమెరికా సైతం ఈ కృషిలో పాలుపంచుకుంటామని తెలిపింది. అయితే ఈ మాటున కారిడార్ ఆనుపానులన్నీ అమెరికా తెలుసుకుంటుందన్నది బంగ్లా సైన్యం బెంగ. తన నిర్ణయాలను హసీనాయే కాదు... బీఎన్‌పీ నేత ఖలీదా జియా, సైన్యం, పౌర సమాజం తీవ్రంగా వ్యతిరేకించటంతో యూనస్‌కు ఎటూ పాలుపోలేదు. అందుకే రాజీనామా బెదిరింపులకు దిగారు. కానీ దానికెవరూ కంగారు పడిన దాఖలా లేకపోవటంతో వెనక్కి తగ్గారు. నిర్ణయాత్మకంగా వ్యవహరించటం చేతకాని తన వ్యవహారశైలితో బంగ్లాదేశ్‌ను ఏం చేద్దామనుకుంటున్నారో యూనస్ ఆలోచించుకోవాలి. నడమంత్రపు సిరిలా వచ్చిపడిన అధికారం అండతో దేశాన్ని భ్రష్టుపట్టించటం మానుకోవాలి. సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించటమే గౌరవప్రదమని గ్రహించాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com